నవతెలంగాణ
మెదక్
ఆదివారం | 23 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com



ఓట్ల కొనుగోలు

- 2-5 వేల వరకు డబ్బుల ఎర
- సాధారణ ఎన్నికలకు మించి తాయిలాల బూచి
- శివరాత్రి కానుకగా డబ్బుల పంపిణీకి ఏర్పాట్లు
- ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో కార్పొరేట్ శక్తులు
- ఓటును అమ్మడం...కొనడం సర్వసాధారణమైంది
- ప్రచార రంగంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"ఓట్ ఫర్ సేల్...ఓటు ఫర్ పర్చేస్" సీజన్ నడుస్తోంది. సాధారణ ఎన్నికలకు మించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాయిలాల పర్వం కొనసాగుతోంది. ఓటును అమ్ముకోవడం... కొనుకోవడమే ప్రజాస్వామ్యంగా మార్చేశారు. ఓటు హక్కు వజ్రాయుధం కంటే పదునైనది. అలాంటి ఆయుధాన్ని పట్టభద్రులు, ఉపాధ్యాయులు పచ్చ నోట్లకు అమ్ముకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల బరిలోనూ కార్పొరేట్ శక్తులు పోటీ చేయడంతో ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు మరింత ఖరీదయ్యాయి. డబ్బు సంచులతో ఎన్నికల బరిలోకి దిగిన కొందరు అభ్యర్థులు ప్రజాస్వామ్య స్ఫూర్తిని పక్కన పెట్టి 2-5 వేల వరకు డబ్బులిచ్చి ఓటును కొనుగోలు చేసేందుకు బేరసారాలు నడుపుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అభ్యర్థుల తరపున మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే రంగంలోకి దిగడంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ రెండు ఎమ్మెల్సీ ఎన్నికల జోరందుకుంది. నాలుగు పాత జిల్లాల పరిధిలో 25921 మంది ఉపాధ్యాయులు, 341313 మంది పట్టభద్రులు ఓటు హక్కు కల్గి ఉన్నారు. ఉపాధ్యాయ ఎన్నికలో 15 మంది అభ్యర్థులు, పట్టభద్రుల ఎన్నికలో 56 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 6921 మంది ఉపాధ్యాయులు 64702 మంది పట్టభద్రులు ఓటు హక్కు కల్గి ఉన్నారు. ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనాల పేర సభలు, సమావేశాలు జరిపి ఓటర్లను మచ్చిక చేసుకునే పనిచేశారు. ఇక ఓటర్‌కు తాయిలాలు పంచి ఓటు వేయించుకునేందుకు వ్యూహాలు సిద్ధం చేశారు. ఇప్పటికే సోషల్ మీడియా, ఫోన్‌కాల్స్, మెసేజ్‌ల ద్వారా ఓటర్లను అభ్యర్థించారు. ఇప్పుడు డబ్బు, మద్యం పంపిణీ చేసి ఓటు వేయించుకునేందుకు కొందరు అభ్యర్థులు సిద్ధమయ్యారు. నాలుగు పాత జిల్లాలు 15 కొత్త జిల్లాల పరిధిలో ఉన్న రెండు ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికల్లోనూ కార్పొరేట్ శక్తులు పోటీ చేయడంతో డబ్బుల పంపిణీ భారీగా సాగే అవకాశముందంటున్నారు. ఇప్పటికే పలువురు అభ్యర్థులు నేరుగా రెండు వేలు పంపి గెలుస్తామని ప్రకటనలు చేయగా ప్రత్యర్థులు సైతం అంతకు మించి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ఓటుకు రూ.2 నుంచి 4 వేల ఎర

ఉపాధ్యాయ, పట్టభద్రుల రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు పంచేందుకు సిద్ధంచేసుకున్నారు. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు సైతం ఓటర్లకు డబ్బులు పంచేంద్కుఉ సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతుంది. బీజేపీ అభ్యర్థి నేరుగా కార్యకర్తల సమావేశంలోనే ఓటుకు రూ.2 వేలు పంపి గెలుస్తానంటూ సవాల్ విసిరారు. ఆ మేరకు ప్రత్యర్థి అభ్యర్థులు కూడా అంతకు మించి డబ్బులు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. మొత్తం ఓటర్లలో ఎవరు ఏ రాజకీయ పార్టీ వెనకాల గట్టిగా పనిచేస్తున్నారో వారిని పక్కన పెట్టి మిగతా ఓటర్లకు డబ్బులు పంచే అవకాశముంది. పట్టభద్రులైన ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్నందున రూ.2 వేల వరకు పంచాలని బావిస్తున్నారు. ఉపాధ్యాయ ఓటర్ల సంఖ్య పరిమితంగా ఉన్నందున ఓటుకు రూ.5 వేలు కూడా పంపిణీ చేసే అవకాశముంది. ఇప్పటికే ఓటర్ల జాబితాల ఆధారంగా ఓటర్ల ఫోన్‌కు కాల్ చేసి మాట్లాడుతున్నారు. తాయిలాలు పంపిణీ చేయాలని అనుకున్న ఓటర్లను కలిసేందుకు కొందరికి బాధ్యతలు అప్పజెప్పారు. ఇచ్చిన లీస్ట్ ప్రకారం డబ్బులు ఇతర కానుకలు అందజేయాలని ఎన్నికల బూతుల వారిగా ఏర్పాట్లు చేసినట్లు చెబుతున్నారు. 27న పోలింగ్ ఉన్నది. 26న మహాశివరాత్రి పండగ ఉన్నందున ఆ సందర్భంగా ఓటర్లకు డబ్బులిచ్చి హామీ తీసుకోవాలని అభ్యర్థులు పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. బీజేపీ పట్టభద్రుల అభ్యర్థి డబ్బుల పంపిణీ చేస్తానంటూ బహిరంగంగానే వ్యాఖ్యానించారు. పైగా పార్టీ టికెట్ ఊరకే ఇవ్వలేదని, రూ.30 కోట్ల డబ్బుల్ని పార్టీ పెద్దలకు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నానని కూడా ఆయన అన్నారు. అంటే కోట్లు పెట్టి టికెట్ కొన్న అభ్యర్థులు వేలు పెట్టి ఓట్లు కొనడం పెద్ద కష్టమేమీ కాదనే అభిప్రాయం ఆయన వ్యతిరేకులు ప్రచారం చేస్తున్నారు.

రంగంలోకి మంత్రులు, ఎమ్మెల్యేలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల పరంగా చూస్తే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల తరపున ఆ పార్టీ ముఖ్య నాయకులు రంగంలోకి దిగారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెల్చిపించుకునేందుకు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సైతం రంగంలోకి దిగారు. ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల పరిస్థితిపై సమీక్షించారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నాయకులంతా తామే అభ్యర్థులమనుకుని గెలిపించుకోవాలని ఆదేశించారు. దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ ఇతర కాంగ్రెస్ నాయకత్వం రంగంలోకి దిగడంతో పరిస్థితులు వారికి అనుకూలంగా మారాయనే చర్చ ఉంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్ని సీరియస్‌గా తీసుకోలేదు. ఇక బీజేపీ అభ్యర్థుల ప్రచారంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేశారు. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డియే తన గెలుపు కోసం బీజేపీ నాయకులు పని చేయట్లేదని బహిరంగంగానే విమర్శించారు. సంగారెడ్డిలో బీజేపీకి చెందిన ఒక ప్రముఖ న్యాయవాది పార్టీ అభ్యర్థికి కాకుండా అడ్వకేట్‌గా ఉన్న మరో అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. సొంత పార్టీ నుంచే బీజేపీ వ్యతిరేకతలను చవిచూస్తుంది.

సీపీఎం అన్నలొచ్చిండ్రు...పోరాడుతుండ్రు

ఓట్లేసుకున్న నాయకులెందుకు రావట్లేదు..?
సీపీఎం వాళ్ల సహాయం వల్లే సంగారెడ్డి పోయినం
పెద్ద పెద్ద నాయకులు కూడా రావాలి
ఓట్లప్పుడే గడప గడపకు తిరుగుతరా..?
ఇది ఓట్ల సమస్య కాదు డంప్ యార్డ్ సమస్య
మేం ఆపదలో ఉన్నప్పుడు రారు కానీ.. ఓట్లప్పుడొస్తరా..?
నల్లవల్ల దీక్షా పోరాటంలో మహిళ ఆవేదన



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"డంపింగ్ యార్డ్ ప్రజల సమస్య. ఊరి సమస్య. ఎవరు వచ్చినా ఏ ఎమ్మెల్యే వచ్చినా తప్పులేదు. ఇదేమి పార్టీ సమస్య కాదు. భయపడొద్దు. ఈ పార్టీ వాళ్లు వచ్చింద్రు... ఆ పార్టీ వాళ్లు వచ్చింద్రు అని ఎవ్వరు ఏమి అనరు. కావున పెద్ద నాయకులు దిగి రావాలి. నల్లవల్లిలో దీక్షలు చేస్తున్నం. పెద్ద నాయకులు ఎందుకు రావట్లేదు..? అదే ఓట్ల గురించి అయితే మా దగ్గరికి వస్తారు. మొన్న సీపీఎం పార్టీ వాళ్లు వచ్చింద్రు. ఆ పార్టీ అన్నలు వచ్చి మమ్ముల్ని సంగారెడ్డి తీసుకుపోయింద్రు. మీకు ధన్యవాదాలు అన్నలు. మాకు చాలా హెల్ప్ చేసింద్రు. అక్కడ మంచి పోరాటం జరిగింది. సీపీఎం అన్నల హెల్ప్ వల్లనే మేము సంగారెడ్డికి పోయి పోరాడినం. కానీ..! మేం ఓట్లేసిన నాయకులు ఇప్పుడు ఎందుకు రావట్లేదు..! ఏ పార్టీ వాళ్లు వచ్చినా సీఎం ఏమి చేయరు. మేము ఆపదలో ఉన్నం. పెద్ద పెద్ద నాయకులు రండి. ఇక్కడ పోరాటం చేస్తున్నం. మీరు ఎందుకు రావడంలేదు సార్. మా ఓట్ల గురించి అయితే వస్తరా..? అప్పుడు ఇంటింటికీ గడప గడపకు వస్తారు. కానీ..! మేం ఆపదలో ఉన్నప్పుడు ఎవ్వరు రావట్లేదు. దయచేసి పెద్ద పెద్ద నాయకులు మాకు హెల్ప్ చేయాలి. ఏ పార్టీ వాళ్లు వచ్చినా ఏమి కాదు ఇక్కడ. వాళ్లకు ఓటేయండి... వీళ్లకు ఓటేయ్యండి అని సమస్య జరుగుతలేదు. మాకు డంపింగ్ యార్డ్ వద్దు. మా ఊరి సమస్య. మా పక్క ఊర్ల సమస్య. బయటికెళ్లండీ. ఓట్లప్పుడు ఎట్ల వస్తరో ఇప్పుడు కూడా మా కోసం రండీ. మా ఊరికి హెల్ప్ చేయండి" థాంక్యు..! ఇదీ నల్లవల్లి గ్రామంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటంలో గొంతెత్తిన ఒక ముస్లీం మహిళ ఆవేదన.

ప్యారానగర్ డంపింగ్ వ్యతిరేక ఉద్యమం 19వ రోజుకు చేరింది. గుమ్మడిదల మండలమంతటా దీక్షలు, ర్యాలీలు, సభలు నిర్వహిస్తు ప్రజలు వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. నల్లవల్లి గ్రామంలో శనివారం యువకులు, ప్రజలు డప్పులు కొడుతూ ఊరిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాజీ విగ్రహా సెంటర్‌లో జరిగిన సభలో ఒక మహిళ మాట్లాడారు. కామన్ మ్యాన్ ప్రశ్నించడం మొదలెట్టితే ఎలా ఉంటదో చూపించారు. ఓట్లేసుకుని గెల్చిన పాలక పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వంటి పార్టీల నాయకుల్ని పేర్లు పెట్టకుండానే నిలదీశారు. ఆపదలో ఉన్న ప్రజల కోసం ఎందుకు రావట్లేదని కడిగిపారేశారు. డంపింగ్‌యార్డ్ సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న సీపీఎం వాళ్లు తమ పోరాటానికి మద్దతుగా నిలబడ్డారని అభినందించారు. సీపీఎం పార్టీ ఉద్యమం ప్రారంభం దశలోనే నల్లవల్లి సందర్శించారు. జేఏసీగా ఏర్పడి ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. డంపింగ్ యార్డ్ వల్ల కలిగే నష్టాలు, జీహెచ్ఎంసీ, రాంకీ చేస్తున్న మోసాల్ని వివరిస్తూ వేలాది కరపత్రాలు వేసి పంచారు. ఆ పార్టీ నాయకులు చుక్క రాములు, జయరాజు, రాజయ్య మాణిక్యం, నర్సింహులు, నాగేశ్వర్‌రావు, పాండురంగారెడ్డి, లలిత వంటి నాయకులు పలుమార్లు దీక్షల్లో పాల్గొన్నారు. 20న కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నా జేఏసీ పోరాటానికి ఎంతో ధైర్యానిచ్చింది. ధర్నాకు వందలాది మంది హాజరయ్యారు.

హెటెరో పరిశ్రమలో గాయపడిన ఇద్దరు కార్మికులు మృతి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం : కాజిపల్లి పారిశ్రామికవాడలోని హెటెరో డ్రగ్స్ యూనిట్-1 పరిశ్రమలో గురువారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదం జరిగిన విషయం విధితమే. ఈ ప్రమాదంలో గాయపడిన కార్మికులు వెంకట్‌రెడ్డి(49), బీహార్‌కు చెందిన శేష కుమార్(29)లు యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారని బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు సీఐ చెప్పారు.

9వ టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశం



నవతెలంగాణ-సంగారెడ్డి : బిఎస్ఎన్ఎల్ 9వ టెలికాం అడ్వైజరీ కమిటీ సంగారెడ్డిలో మెదక్ బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీలు సురేష్ కుమార్ షెట్కార్, ఎం. రఘు నందన్ రావు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపల్ జీఎం డి.ఆర్.రాజేశ్వరి , సంగారెడ్డి డీజీఎం శివరాం ప్రసాద్, మహబూబ్‌నగర్ డిజిఎం జివి.రెడ్డి, బిఎస్ఎన్ఎల్ అధికారులు, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన నామినేటెడ్ టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీలు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణకోసం కేంద్ర ప్రభుత్వం భారీ నిధులను కేటాయించిందని, సానుకూల ఆదాయ వృద్ధిని తీసుకురావడానికి ఉద్యోగులు మరింత సమర్థవంతంగా పని చేయాలని కోరారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

కలెక్టర్ క్రాంతి వల్లూరు
వెలిమెల మోడల్ స్కూల్, ఉస్మాన్ నగర్
కస్తూర్బా పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-రామచంద్రాపురం

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి అన్నారు. రామచంద్రాపురం మండల పరిధిలోని, వెలిమెల మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల, ఉస్మాన్‌నగర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో వంటగదిని డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యా యులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పిల్లలకు రుచికరమైన వంట వండి పెట్టాలని ఆదేశించారు. పాఠశాలలో సానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పదో తరగతి పరీక్షలకు సమయం దగ్గర పడుతు న్నందున విద్యార్థులు శ్రద్ధతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి నైపుణ్యాలను పరిశీలించారు. పరీక్షలు రాసే విధానంపై విద్యార్థులకు పలు సూచనలు అందించారు. విద్యార్థులకు మెరుగైన వసతితో పాటు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి పదో తరగతిలో మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్‌తో పాటు డీఈవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సంగ్రామ్ రెడ్డి, తెల్లాపూర్ కమిషనర్ సంగారెడ్డి, ఎంఈఓ రాథోడ్, కళాశాల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు ఉన్నారు.

అశోక్ కుమార్‌ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించండి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యా వ్యాపారులను ఓడించి ఉపాధ్యాయ ఉద్యమ నేత వై.అశోక్ కుమార్‌ను కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని టీఎస్‌యూ టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. టీఎస్‌యూ టీఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జ్ఞాన మంజరి మాట్లాడుతూ.. జిల్లాలోని ఉపాధ్యాయ మిత్రులందరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. టీఎస్‌యూ టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు మాట్లాడుతూ.. పెద్దల సభలో ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యలు మన గొంతుకై వినిపించాలంటే సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించాలంటే సుదీర్ఘ కాలం పాటు ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యమ నాయకుడిగా ఉన్న వై. అశోక్ కుమార్ ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీదనే ఉన్నదన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలను బతికించుకోవడానికి, బలోపేతం చేసుకోవడానికి ప్రభుత్వాలు తీసుకొస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నించి ఎండబెట్టడానికి పెద్దల సభకి ఉద్యమ నాయకున్ని పంపించడం అవసరమన్నారు. వ్యాపారాలు చేసుకుంటూ ఉన్న వారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీలోకి వచ్చారంటే ఏమి ఆశించారో అర్థం చేసుకోవాలన్నారు. ఏరకంగా చూసిన కరీంనగర్ నియోజకవర్గంలో ఉద్యమ నేతైన వై.అశోక్‌కుమార్ సమర్థనీయుడని వారికే మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా అశోక్ కుమార్ ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక నాయకుడని ఎల్లవేళలా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటాడని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యు టిఎఫ్ జిల్లా కోశాధికారి పి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి. సాయితేజ, జిల్లా కమిటీ సభ్యులు ఏ. వెంకయ్య, నాయకులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కోతలు.. తిరగబడ్డ రైతాంగం

విద్యుత్ ఏఈని నిలదీసిన రైతులు



నవతెలంగాణ-ఝరాసంగం

ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి వారం రోజుల గడుస్తున్నా పట్టించుకోరా? అంటూ మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామ రైతులు ఝరాసంగం విద్యుత్ ఏఈను శనివారం నిలదీశారు. మొదట సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. సాగు చేసిన మొక్కజొన్న, ఆలుగడ్డ, గోధుమ, చెరుకు పంటలు ఎండిపోతుండగా ప్రైవేటు వెంచర్ యాజమాన్యం కోసం విద్యుత్ సరఫరాను నిలిపివేశారని రైతులు మల్లికార్జున్ పాటిల్ , మాణిక్ రావు, శివన్న, పాండు, లాలన్న, సంతోష్‌రెడ్డిలు వాపోయారు. విద్యుత్ సమస్య వల్ల పంటలు ఎండిపోతున్నాయని పలుమార్లు తెలిపినా.. సంబంధిత ఏఈ పెడచెవిన పెడుతున్నారన్నారు. ఎప్పుడు చూసిన విధులకు హాజరు కాదన్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారించకపోతే జిల్లా స్థాయిలో ధర్నా చేస్తామని హెచ్చరించారు.

వేతనాలు చెల్లించాలంటూ కార్మికుల వినూత్న నిరసన

- చెవిలో పువ్వు చేతిలో చిప్ప పట్టుకొని బిక్షాటన చేసిన కార్మికులు

నవతెలంగాణ-మనోహరాబాద్

తీవ్ర ఇబ్బందులను పడుతున్నామని అప్పులు చేసి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి నెలకొందని వెంటనే కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. గత మూడు నెలల నుండి జీతాలు రావడం లేదని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికులు శనివారం ముత్యాలమ్మ గుడి చెవిలో పువ్వు చేతిలో చిప్పతో నిరసన చేపట్టారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ కృష్ణమూర్తికి వినతి పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు ఒకవైపు వేతనాలు లేక కుటుంబాలు పోషించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాగా, మరోవైపు కార్మికులకు ఏడుపాయల డ్యూటీ వెళ్ళమని పంచాయతీ కార్యదర్శులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. మాకు గత మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, లేకుంటే ఏడుపాయల జాతరకు వెల్లబోమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను అందజేయాలని ఆసిఫ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు స్వామి, అంజయ్య, అర్జున్, రాములు, బాలమని, నవనీత, శోభ, లక్ష్మి, ఎల్లమ్మ, ముత్యాలమ్మ సూరి ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



ఇతరుల పట్ల గౌరవం మన నుంచే ప్రారంభమవ్వాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇతరుల పట్ల గౌరవం అనేది మన నుంచే ప్రారంభమవ్వాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. శనివారం మండలంలోని గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఫైనాన్షియల్ మేనేజ్మెంట్, వర్క్ ప్లేస్‌లో మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపుల గురించి సిబ్బందికి ఒక రోజు అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్క్ ప్లేస్ నందు మహిళా సిబ్బందితో మర్యాదగా నడుచుకోవాలని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుంద న్నారు. నూతన చట్టాల ప్రకారం మహిళల పై జరుగుతున్న నేరాలకు కఠిన శిక్షలు ఉన్నాయని గుర్తుచేశారు. అదే విధంగా పోలీసు స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఒక్కరితోనూ మర్యాదగా మాట్లాడాలని పోలీసుశాఖకు మంచిపేరు రావాలంటే క్షేత్రస్థాయి లో ప్రజలకు దగ్గరగా ఉండే సిబ్బంది ప్రవర్తన మీదనే ఆదారపడి ఉంటుంద న్నారు. ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ గురించి మాట్లాడు తూ మొదటి నుండే ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ నందు ఒక సిస్టమేటిక్ గా/క్రమ బద్దమైన ప్లాన్ ను కలిగి ఉండాలని, ఏది అవసరం, ఏది అత్యవసరం అనేది గుర్తెరిగి డబ్బులు ఖర్చు చేయాలన్నారు. అనవసరంగా అత్యాశకు పోయి డబ్బులు రెట్టింపు అవుతాయని, ఇతర సామాజిక మాధ్యమలలో వచ్చే అసత్యపు మాటలను నమ్మి మోసపోరాదని అన్నారు. అనవసర లోన్ యాప్‌ల జోలికి వెళ్లరాదని, మన అవసారాన్ని బట్టి ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సలహాదారు రూప్ కుమార్ (సి.ఎ) మాట్లాడుతూ.. ఎలాంటి ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్ చేయడం వలన లాభాలు పొందవచ్చని, ఇన్ కం టాక్స్ రిటర్న్ ఏవిధంగా ఫైల్ చేయాలి, అనే మెలకువలతోపాటు సిబ్బంది అడిగిన సందేహాలకు వివరణతో కూడిన సమాధనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్. అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, డియస్పిలు రవీందర్ రెడ్డి, సత్యయ్య గౌడ్, రామ్మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఎస్ఐలు ఎస్బి ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీర్బి ఇన్స్పెక్టర్స్ రమేశ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

గుర్తింపు లేకుండా నడిపిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం.సురేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

గుర్తింపు లేని పాఠశాలపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్న సదాశివపేట ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుర్తింపు లేకుండా పాఠశాలలను నడిపిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ మేరకు శనివారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో డీఈఓ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. సదాశివపేట పట్టణంలో సెంట్ ఆన్స్ యాజమాన్యం గుర్తింపు పెట్టుకుని శ్రీ చైతన్య కార్పొరేట్ పేరుతో మార్కెట్లో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు మండల విద్యాధికారికి విన్నవించినా.. ఆ స్కూల్ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదాన్నారు. పైపెచ్చు యాజమాన్యానికి అండగా నిలుస్తూ విద్యార్థి నాయకులను బెదిరిస్తూ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య స్కూల్‌కు గుర్తింపు లేకున్నా విద్యార్థుల యూనిఫామ్ పై, టై బెల్ట్ పై కూడా శ్రీ చైతన్య లోగో కనిపిస్తున్నదని.. శ్రీ చైతన్య పేరుతో ముందస్తు అడ్మిషన్లు జరుపుతున్నదన్నారు. అయినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న సదాశిపేట పట్టణ ఎంఈఓపై వెంటనే చర్య తీసుకో వాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు టి.సందీప్, నాయకులు సిద్ధూ, బన్నీ, భాను, నాగేష్, అనిల్, దినేష్ హర్షిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ కాలువలో పేలుళ్లు

భయాందోళనలో కాలనీవాసులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని మూసానగర్ డ్రైనేజీ కాలువలో ఒకేసారి దట్టమైన పొగలు వచ్చి పెద్ద పెద్ద శబ్దాలతో పేలుళ్ల సంభవించడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. జహీరాబాద్ పట్టణంలోని మూసా నగర్ కాలనీలో గల పెద్ద డ్రైనేజీ కాలువలో శనివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. భయాందోళన గురైన కాలనీవాసులు, చుట్టుపక్కల ఇండ్లవార్లు సంఘటనకు సంబంధించి వీడియోలను తీసి అధికారులకు చూపించారు. అరగంట పాటు ఐదు నిమిషాలకు ఒక్కొక్కసారి మురుగు నీళ్ల నుండి పొగలు వచ్చి పేలుళ్ల సంభవించడాన్ని పోలీసులు ఫైరింజన్ అధికారులు పరిశీలించారు. దాంతో జువాలజికల్ శాఖకు సంబంధించిన అధికారులకు ఈ విషయమై ఫిర్యాదు చేసినట్టు జహీరాబాద్ ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-చౌటకూర్

పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. చౌటకూర్ మండలంలో శనివారం ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని 19 మందితో వేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు రూ.8,200కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయ న్నారు. గత మూడుండ్ల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంద్ నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిప్రభుత్వం విద్యారంగా సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్‌ను అలాగే స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మధు, ఎండి, ఆరిఫ్, నాయకులు, లింగ, నవీన్, కుమార్,రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
ఆదివారం | 23 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో నరేందర్‌రెడ్డినే గెలిపించాలి

నవతెలంగాణ-వట్‌పల్లి



ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజాంబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 27న నిర్వహించనున్న ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యకర్తలు కష్టపడి ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ జోషి, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ గౌడ్, ఉమ్మడి రేగోడు మండల మాజీ ఎంపీపీ విట్టల్, లయన్స్ క్లబ్ జోన్ కోఆర్డినేటర్ పెద్దన్న, ఏఎంసి డైరెక్టర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

చెర్లగోపులారాన్ని సందర్శించిన డీఎల్పీఓ

నవతెలంగాణ-కొండాపూర్



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదని.. అందుకు పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యమేనని వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందిస్తూ.. చెర్లగోపులారాన్ని డీఎల్పీఓ అనిత శనివారం సందర్శించారు. వివిధ తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా గతంలో జరిగిన ఇందిరమ్మ ఇల్లు సర్వేను పంచాయతీ కార్యదర్శి చేశారా లేదా అని ప్రజలను అడిగారు. అయితే కార్యదర్శి చేయలేదని.. ప్రైవేట్ వ్యక్తులు వచ్చారని, ఇంటి నిర్మాణ పర్మిషన్ కోసం తప్పనిసరిగా రు.15000 అడుగుతున్నారని ఆమె దృష్టికి ప్రజలు తీసకువచ్చారు. పంచాయతీ రికార్డులను అడుగ్గా.. కనీసం రిజిస్టర్లు కూడా పెట్టకపోవడం గమనార్హం. అనంతరం డీఎల్పీలో మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలో ఎటువంటి సమస్యలున్నా.. లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలన్నారు. గ్రామంలో జరిగిన స్థితిగతులను పై అధికారికి తెలియజేస్తామన్నారు. ఈ తనిఖీల్లో ఎంపీఓ శ్రీనివాస్, గ్రామ ప్రజలు ఉన్నారు.



విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థి దశ నుంచే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహనా సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.నిత్యజీవితంలో సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు.అలాగే ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవించాలని సూచించారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది విశ్వనాథ్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలం టీర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



సమస్యల వలయంలో పంచాయతీలు

- ప్రత్యేకాధికారుల పాలనలో పారిశుధ్యం అస్తవ్యస్తం
- రోడ్లపైనే పారుతున్న మురుగునీరు
- నిధుల్లేకే ఇబ్బందులు : పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల పరిధిలోని చాలా పంచాయతీలు సమస్యల వలయంలో కూరుకుపోయాయి. ప్రత్యేకాధికారుల పాలనలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. రోడ్లపైనే మురుగు నీరుపారుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

వేసవికాలం మొదలవుతున్న వేళ గ్రామాల్లో తాగునీటి బోర్లు చెడిపోవడం, పారిశుధ్యం లాంటి పలు సమస్యలు ప్రజలను భయపెడుతున్నాయి. మండలంలోని చీకుర్తి, రాజోల, హద్నూర్ గ్రామ పంచాయతీల్లో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉన్నది.హద్నూర్ గ్రామంలో ప్రధాన రోడ్డుపై మంచినీటి పైప్లైన్ పగిలిపోవడంతో నీరు కలుషితమవుతుందని ప్రజలు వాపోతున్నారు. డ్రయినేజీ కాలువలు లేక మురికి నీరు మొత్తం రోడ్లపైనే ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతున్నది. రోడ్లపై మురుగు పారుతున్నా మండల అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క కర్నాటక సరిహద్దు గ్రామాలు కావడంతో అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ చూపి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. మరోపక్క నిధులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కార్యదర్శులు వాపోతున్నారు. తూతూమంత్రంగా ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డుపైనే చెత్తను వేస్తున్నారు

చీకుర్తి గ్రామంలో గ్రామస్తులు చెత్త ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారు. ఎస్సీ కాలనీలో ఇప్పటికే ఎన్నోసార్లు శుభ్రం చేసినప్పటికీ.. పక్కనే పెంటకుప్ప ఉండడంతో రోడ్డుపైనే వేస్తున్నారు. ఇప్పటికైతే మంచినీటి సమస్య లేదు. నిధులు లేక పంచాయతీ నిర్వహణ ఇబ్బందిగా మారింది. పంచాయతీలకు 9 నెలలుగా పెండింగ్ బకాయిలు చెల్లించాలి.

-మల్లికార్జున్, సెక్రటరీ(చీకుర్తి)

రోడ్లపైనే మురుగునీరు..



చీకుర్తి గ్రామంలో రోడ్లపైనే మురుగు పారుతూ దుర్గం ధం వెదజల్లుతోంది. పంచాయతీలో ఎక్కడ చూసినా సమస్యలే ఉన్నాయి. సంబంధిత మండల అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలి.

- రమేష్, చీకుర్తి



ఏకాగ్రతతో చదివితే విజయం మీదే

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని బోరుపట్ల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాజు ఆధ్వర్యంలో శనివారం మోటివేషనల్ స్పీకర్ లోకనాథం పదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురి కావొద్దన్నారు. ఆరోగ్యపరంగా చాలా జాగ్రత్తగా తీసుకోవాలని.. సరైన ప్రణాళికతో చదివితే 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకోవచ్చన్నారు. పదో తరగతి విద్యార్థులు సీక్రెట్ ఆఫ్ ఎక్సేస్ టైం మేనేజ్మెంట్ మెమొరీ టెక్నిక్స్ గోల్డ్ సిట్టింగ్ తదితర అంశాలపై సరైన ప్రణాళికతో చదివితే పదికి పది మార్కులు సాధించవచ్చని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు. బట్టీ పట్టకుండా మనసుపెట్టి చదువుతే సాధ్యం కానిది ఏదీ లేదని విద్యార్థుల్లో ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో బోరుపట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



వివాహ ప్రతానం వేడుకల్లో పాల్గొన్న నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

ఖాసింపుర్ మాజీ సర్పంచ్ ఎస్.మల్లేశం కుమార్తె వివాహ ప్రతానం వేడుక జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి భవన్‌లో శనివారం జరిగింది. ఈ వేడుకలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నరోత్తం పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో యం.జైపాల్, ఏ.క్రిష్ణ,చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఇష్టంగా చదవాలి

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థులు ఇష్టంగా చదివినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని రాష్ట్ర పోలీస్ శాఖ ట్రెనింగ్ సెంటర్ డిఐజి అభిలాష బెస్ట్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర పాఠశాల వార్షికోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న విద్యార్థులందరూ కూడా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారేనన్నారు. మహేంద్ర అండ్ మహేంద్ర యజమాన్యం కల్పించిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. సామాజిక సేవా దృక్పథంతో మహేంద్ర యజమాన్యం తక్కువ ఫీజులతో కార్పొరేట్ విద్యను అందించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. సిసీ డైరెక్టర్, మహేంద్ర అండ్ మహేంద్ర కౌన్సిల్ సభ్యులు కోటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులను అన్ని రంగాల్లో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు తాము అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఏర్పాటులో నిర్లక్ష్యం



- ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల మధ్యలో నిర్మాణం..
- ఉన్నతాధికారుల ఆదేశాలతోనే కేటాయించామంటున్న అధికారులు
- అసహనం వ్యక్తం చేస్తున్న స్థానికులు

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదా యంలో సబ్ స్టేషన్ నిర్మాణం అనేక విమర్శలకు దారితీస్తున్నది. పట్టణంలో ఎక్కడా స్థలం లేనట్టుగా అధికారులు తహసీల్దార్ కార్యాలయం పక్కనే సబ్ స్టేషన్‌కి భూమి కేటాయించడం, పనులు ప్రారంభించడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రామచంద్రాపురం పట్టణంలో ఉన్న సబ్‌స్టేషన్‌పై అధికభారం పడడంతో గతంలో రామచంద్రాపురం పట్టణానికి అదనపు సబ్ స్టేషన్ మంజూరు చేశారు. గత 15 ఏండ్లగా సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టేందుకు స్థలాలను పరిశీలిస్తూ వస్తున్నారు. ఏడాదికో స్థలాన్ని పరిశీలిస్తూ వస్తున్నది తప్పా.. ఇప్పటివరకు సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టలేదు. స్థలం ఎక్కడ దొరకకపోవడంతో రాజకీయ నేతలు, అధికారులు ఏకంగా ప్రభుత్వ కార్యాలయాల మధ్యలో సబ్ స్టేషన్ నిర్మించేందుకు సిద్ధం కావడం విశేషం. అమీన్పూర్ మండల పరిషత్ కార్యాలయం, కార్మిక శాఖ కార్యాలయం, మండల విద్యాధికారి కార్యాలయం, శ్రీ శక్తి మహిళా భవనం, వ్యవసాయ కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం ఒకే ప్రాంగణంలో ఉంటాయి. వీటి మధ్యలో సబ్ స్టేషన్ నిర్మించేందుకు అధికారులు పూనుకోవడం ఎంతవరకు సబబు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిత్యం ప్రజలతో సందడిగా ఉండే తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వాహనాలు పెట్టుకోవడానికి కూడా స్థలం లేకపోవడం గమనార్హం. అలాంటప్పుడు సబ్ స్టేషన్ నిర్మాణానికి అధికారుల అనుమతులు అనేక విమర్శలకు దారితీస్తున్నాయి. ఉన్నతా ధికారుల ఒత్తిడి మేరకే అనుమతులు ఇవ్వడం జరిగిందని సమాధానం ఇస్తూ స్థానిక అధికారులు తప్పించుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రాంగణంలో సబ్ స్టేషన్ నిర్మాణం ప్రారంభ రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగక తప్పదు. ఇప్పటికైనా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



జాతరలో పాల్గొన్న కొలన్ బాల్ రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మండలంలోని సోలక్ పల్లి గ్రామంలో శనివారం జరిగిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతరలో మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, బొల్లారం మాజీ కౌన్సిలర్ బీరప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఆడబిడ్డ వివాహానికి పుస్తెమెట్టెల వితరణ

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని దోమడుగు గ్రామానికి చెందిన జంగా అనిత, కృష్ణ యాదవ్ దంపతుల కూతురు లావణ్య వివాహానికి నర్సంపల్లి రాజిరెడ్డి నాగిరెడ్డి బ్రదర్స్ తమవంతుగా సాయంగా పుస్తెమెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లలకు పుస్తెమెట్టెలు, ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయాన్ని అందించడం సంతోషాన్ని అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జంగా కృష్ణ ఫ్యామిలీ మెంబర్స్ తదితరులున్నారు

రూ.2లక్షల ఎల్వోసీ అందజేత



నవతెలంగాణ-జహీరాబాద్

ఝరాసంఘం మండలం మాచ్నూర్ గ్రామానికి చెందిన ఎస్.ప్రకాష్ అనారోగ్యంతో భాదపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎమ్మెల్యే మాణిక్‌రావు కృషితో రూ.2లక్షల ఎల్వోసీ మంజూరైంది. ఆ ఎల్వోసీ కాపీని బాధితుడి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ జహీరాబాద్, ఝరాసంగం మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్, వెంకటేశంలు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నాయకులు చిన్నరెడ్డి, రాజేందర్ రెడ్డి, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

రూ.2.50 లక్షలతో సీసీరోడ్డు పనులు

నవతెలంగాణ-న్యాల్‌కల్



ఖలీల్‌పూర్ గ్రామ పంచాయతీలో జాతీయ ఉపాధి హామీ పనుల కింద రూ.2.50లక్షల నిధులతో 50 మీటర్ల సీసీరోడ్డు మంజూరైందని పంచాయ తీరాజ్ డీఈ మల్లేశం తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న సీసీరోడ్డు పనులను పంచాయతీ శాఖ అధికారులు శనివారం పరిశీలించారు. ఖలీల్‌పూర్‌లో హనుమాన్ మందిర్ నుంచి రోడ్డు వరకు సీసీరోడ్డు పనులు శరవేగంగా పూర్తి చేశారు. సీసీరోడ్డు వేయడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

శివాలయంలో హెూమం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

కాజిపల్లిలోని శివాలయంలో గ్రామస్తులతో కలిసి వేద పండితులు నడుమ శనివారం నిర్వహించిన హెూమంలో సీనియర్ నేత మైలారం భీమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని హెూమంలో పాల్గొన్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సీరియస్‌గా కాకుండా సిన్సియర్‌గా చదువుకోవాలి

- ఎస్‌వి జూనియర్ కళాశాల ఫేర్వెల్ పార్టీలో ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



విద్యార్థులు సీరియస్‌గా కాకుండా సిన్సియర్‌గా చదువుకోవాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. ఎస్‌వీ జూనియర్ కళాశాల ఫేర్వెల్ పార్టీ జీఆర్‌కే గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఘనంగా జరిగింది. కుమారి భవాని సాంప్రదాయ నృత్యం ప్రదర్శనతో ప్రారం భించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు సీరియస్‌గా కాకుండా సిన్సియర్‌గా చదువుకోవాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే.. ఆశించిన గమ్యం చేరుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను అంతం చేసుకోవద్దన్నారు. హెల్మెట్ లేకుండా వాహ నాలను నడిపి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కాబట్టి తప్పకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు కూన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ.. అమ్మాయిలకు ఆర్థిక స్వాతంత్రం కేవలం విద్య వల్లనే సాధ్యమన్నారు. విద్యా ర్థులు తమ తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలన్నారు. విద్యా ర్థులు అనుకుంటే దేశం రూపు రేఖలను మార్చగల సమర్థులన్నారు. ఎస్వీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జీవితమనేది ఒక పోరాటమని.. అది నిరంతరం ప్రక్రియ అన్నారు. బలమైన కారణం మనిషి జీవితాన్ని మార్చగలదన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు హాజరై ఎస్వీ కాలేజ్‌తో తమకున్న అనుబంధాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. తమ ఉన్నతికి కారకులైన ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ పట్టణంలోని ఓ హెూటల్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, డాక్టర్ ఉజ్వల్ రెడ్డిలతో కలసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగుల మద్దతుతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. వచ్చిన ఏడాదిలో 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నిరుద్యోగుల ఉద్యోగాల కల్పనకై కృషి చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనకు మద్దతుఇచ్చి పట్టభద్రులంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర అధ్య క్షుడు శివచరణ్ రెడ్డి, మంకల్ సుభాష్, మండల అధ్యక్షులు హన్మంతరావు పటేల్, రామలింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ మక్సుద్ అహ్మద్, నర్సింహ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ కండెం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎటువైపు?



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రయాణం ఎటువైపు..? మీ స్టాండ్ ఎక్కడో చెప్పాలి అని ఎమ్మెల్యే పట్ల సంజీవరెడ్డి ప్రశ్నించారు. శనివారం తన స్వగృహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎలక్షన్లో బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయలేదో జవాబు చెప్పాలన్నారు. ఎంపీ ఎలక్షన్స్‌లో బీజేపీకి ఓట్లు వేయాలని కేసీఆర్ చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీ ఎలక్షన్లో అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదో ప్రజలకు వివరించాలన్నారు. బీజేపీ మతఛాందసవాద పార్టీ అన్నారు. కాంగ్రెస్ లౌకిక పార్టీ అని.. కాబట్టి ఈ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలిపించాలన్నారు.. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసిందన్నారు. నిరుద్యోగులకు దశలవారీగా ఉద్యోగాలు వేస్తామన్నారు. డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తామని జాబ్ క్యాలెండర్ వేస్తామని స్కాలర్షిప్స్ ప్రతి మూడు నెలలకు ఒకసారి వేస్తామన్నారు. అలాగు తన సొంతగా ఉచిత బీమా మూడు లక్షలు ఇస్తానన్నారు. ప్రయివేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న టీచర్లకు మినిమం బేసిక్ పే అమలు అయ్యేటట్టుగా కృషి చేస్తానన్నారు. యువ అడ్వకేట్‌లకు రూ.5వేల స్టైఫండ్ ఇస్తామన్నారు. ప్రవేట్ టీచర్లకు హెల్త్ కార్డులు ఇస్తామన్నారు. పాత పింఛన్ విధానం అమలు కోసం కృషి చేస్తానన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో 40 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ప్రభుత్వం ఇచ్చేలా కృషి చేస్తామన్నారు. పట్టభద్రులందరూ తనకే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్ల చంద్రశేఖర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, తాహెర్ అలీ, మాజీ వైస్ చైర్మన్, దారం శంకర్ సెట్, తదితరులు పాల్గొన్నారు..

నేడు సైన్స్ ప్రాజెక్ట్ పోటీలు

నవతెలంగాణ-జహీరాబాద్

ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నేడు(ఆదివారం) స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ గ్రౌండ్‌లో సైన్స్ ప్రాజెక్ట్ పోటీలు నిర్వహించనున్నట్టు శ్రామిక విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ శివ బాబు తెలిపారు. 'నిత్య జీవితంలో సైన్స్' అన్న అంశంపై 22 పాఠశాల నుంచి 76 ప్రాజెక్టులు ప్రదర్శింపబడతాయన్నారు. సైన్స్ రంగ నిపుణులు న్యాయ నిర్ణేతలుగా హాజరుకానున్నారు. పోటీల అనంతరం జరిగే సభలో విజేతలకు మెమెంటో మరియు సర్టిఫికెట్ బహూకరిస్తారన్నారు. మేధావులు, సైన్స్ పట్ల ఆసక్తి కలిగిన వారు సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.



స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-పుల్కల్

మండలంలోని సింగూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు మాట్లాడుతూ.. బోధనలో ప్రతిరోజు ఉపాధ్యాయులు ఎంత కష్టపడుతున్నారో తెలిసిందన్నారు. విద్యార్థులందరూ పాఠాలు శ్రద్ధగా వినాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్ మాట్లాడుతూ.. ప్రతీ రోజు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రధానో పాధ్యాయులుగా అబ్దుల్, ఉపాధ్యా యులుగా శ్రీ వర్షిణి, సూచిత్ర,అక్షిత, నందిని, పూజ, స్పందన, స్వాతి, శివా లీలా, శ్రీ లక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యులు సంగమేశ్వర్, ఉమా రాణి, మధులత, అనిత తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి పర్వదినానికి ఏర్పాట్లు చేయండి

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని మాదారం గ్రామంలో శివరాత్రి పండుగ నేపథ్యంలో దుర్గ భవాని టెంపుల్ వద్ద తగిన ఏర్పాట్లను చేయాలని టెంపుల్ చైర్మెన్ సురేందర్ సింగ్ గడ్డపోతారం మున్సిపాల్టీ అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గడ్డపోతారం మున్సిపల్ మేనేజర్ మధుసూదన్‌రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. శివరాత్రి పర్వదినం నేపథ్యంలో సోమవారం అంకురార్పణ పుట్ట బంగారం, మంగళవారం రోజు అమ్మవారి ఊరేగింపు, బుధవారం సత్యనారాయణ వ్రతం, గురువారం పూర్ణాహుతి అన్నదాన కార్యక్రమం, శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ పుత్ అధ్యక్షులు లక్ష్మణ్ సింగ్, బజరంగ్ సింగ్, కిషోర్ సింగ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
మెదక్
ఆదివారం 23 ఫిబ్రవరి 2025 www.navatelangana.com

వూట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త.



నవతెలంగాణ-శివ్వంపేట:
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో ఏర్పాటైన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలనలో ఎన్నో ప్రజారంజక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతోందని ఆయన గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, 5 వందలకే సబ్సిడీ గ్యాస్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటి పథకాలను అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందని ఆయన వివరించారు. గడీల పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని ప్రజలు హర్షతిరేకాలు, ఆనందం వ్యక్తం చేస్తున్నందున పట్టభద్రులు ఆలోచనతో మొదటి ప్రాధాన్యత ఓటును నరేందర్ రెడ్డికి వేసి భారీ విజయం అందించి శాసనమండలికి పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రోడ్డును బాగు చేయాలని వినతి

సిపిఎం మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ



నవతెలంగాణ-వెల్దుర్తి
వెల్దుర్తి నుండి ఉప్పులింగాపూర్ ఎద్దులపల్లి రామయపల్లి శెట్టిపల్లి మెదక్ వరకు పూర్తిగా రోడ్డు ధ్వంసం అయిందన ఆ రోడ్డును బాగు చేయండి అని శనివారం మండల కేంద్రంలో సిపిఎం మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎందరో పాలకులు మారిన రోడ్ల పరిస్థితి మారడం లేదని అన్నారు. ప్రధాన రోడ్డు ధ్వంసమై రాకపోకలకు చానా ఇబ్బందికరంగా మారిందన్నారు. ఎందరో ఎమ్మెల్యేలు, ఎంపీలు, వచ్చి ఎన్నో వాగ్దానాలు చేస్తూ రోడ్లన్నీ అద్దంలాగా చేస్తామని మాటలు చెప్పి ఎన్నికల్లో గెలిచిన అనంతరం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టింపు చేసుకొని రోడ్డు మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. . ఈయన వెంట నరేందర్ ఉన్నారు.

ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన చింత బిక్షపతి కూతురు మంజుల కొడుకు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్య పరిస్థితులు మెరుగు కావడానికి అవసరమైన చికిత్స కోసం ఎల్వోసీని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి శనివారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీలు కొండంత అండగా ఉంటుందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఎల్వోసీలు అందించడానికి తనవంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. సరియైన సమయంలో ప్రభుత్వం నుంచి ఎల్వోసీ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డికి పిల్లుట్ల మాజీ ఉపసర్పంచ్ చింత స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట
మండల కేంద్రానికి చెందిన చింతాకుల రాజు (40) గత ఆరు నెలల నుంచి అనారోగ్యానికి గురై శనివారం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అతనికి భార్య ఒక కొడుకు, కూతురు ఉన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మెదక్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి రూ.5000ల ఆర్థిక సహాయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు చలిమేటి నాగరాజు. మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మావురం రాజు. తాడేం మల్లేశం, ఎల్ రామా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

నవ తెలంగాణ-నిజాంపేట:



ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని నందిగామ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందిగా గ్రామానికి చెందిన షేర్ల ప్రదీప్ కుమార్ (35) మూడు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధి సోకడంతో చికిత్స నిమిత్తమై అప్పులు చేశాడు. ఆరోగ్యం బాగుపడకపోగా చేసిన అప్పులు తీర్చుటకు మార్గం లేక మనస్థాపం చెంది, జీవితంపై విరక్తితో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కి తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రదీప్‌కుమార్ భార్య షేర్ల ఏసుమని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అశోక్ కుమార్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-తూప్రాన్
ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన కలిగిన, కరీంనగర్ ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఐక్యవేదిక టీచర్స్ అభ్యర్థి వై.అశోక్ కుమార్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. అశోక్ కుమార్‌కు మద్దతుగా శనివారం తూప్రాన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా వ్యాపారాలను ముందుకు తీసుకెందుకు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేరుతో పోటీ చస్తున్న వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాలని కోరారు. సిపిఎస్ సాధించేవరకు నిరంతరంగా కృషి చేస్తారని, ఎస్ జి టి టీచర్లకు ఓటు హక్కు కల్పించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి అమలు జరిగేలా కృషి చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు పేర్ల మధుసూదన్ రావు, ఎస్ మోహన్ రావు, పరమేశ్వర చారి, కొండల్ రెడ్డి, పద్మారావు, కొంగోటి యాదగిరి, వెంకట్రాంరెడ్డి, జయ రామచంద్రం, శ్రీనివాసరావు, సంగయ్య, నజీరుద్దీన్, రమేష్, గోపాల్, ముత్యాల్ గౌడ్ మధుసూదన్ రావు రామ్మోహన్ రావు, పరమేశ్వర చారి,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-తూప్రాన్
వెంకటాయపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు పి.శారద తెలిపారు. పాఠశాలలలో ఉపాధ్యాయ బృందం సిద్దిరాములు, శివకుమార్, వసుధ, రతన్, రవీందర్, జ్యోతి, పద్మ, మల్లిక మెడమ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బి.అరుణ, డీఈవోగా విగ్నేష్, ఉపాధ్యాయులుగా డి.విశాల్, వైశాలి, రాధిక, కావేరి, అనుష్క, అక్షయ, శ్రావణి, అర్చన, ప్రణయ, శివకుమార్, కృప, శ్రావ్య, అఖిల, శ్రుతి, దీపిక, శ్రావణి, రఘుపతి, సందీప్, తరుణ్, అశోక్, అజైవరుణ్, సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైజింగ్ స్టార్ ది ప్లే స్కూల్‌లో విద్యార్థుల ప్రయోగాల ప్రదర్శన



నవతెలంగాణ-సంగారెడ్డి
సంగారెడ్డి పట్టణంలోని రైజింగ్ స్టార్ ది ప్లే స్కూల్‌లో ప్లే గ్రూప్, నర్సరీ, పిపి 1, పిపి2 విద్యార్థులు తో తయారు చేసుకుని వచ్చిన నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పిల్లలు తమ తరగతి గదిలో నేర్చుకున్న దానిని ప్రాజెక్ట్ ద్వారా తమ తల్లిదండ్రులకు తెలియజేయడం జరుగుతుందని, దీనివల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఇలాంటి ప్రదర్శనల ద్వారా పిల్లల మానసిక పరిస్థితి, వారిలో దాగి ఉన్న ప్రావీణ్యతను తెలుసుకోగలుగుతామని ఉపాధ్యాయులు తెలిపారు.



భయపెడుతున్న బెట్టింగ్, లోన్ యాప్స్

- ఎంట్రెన్స్ బోనస్‌ల పేరుతో ఉచ్చులోకి లాగుతున్న బెట్టింగ్ యాప్స్
- బెట్టింగ్ యాప్స్ తో అప్పులపాలై, లోన్ యాప్స్ లో కొత్త రుణాలు
- అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న యువత
- సినిమా నటులు, క్రికెటర్లు, సోషల్ మీడియా సెలబ్రిటీలతో ప్రమోషన్లు

నవతెలంగాణ-రామాయంపేట
తెలంగాణ రాష్ట్రంలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, లోన్ యాప్స్ పెట్రేగిపోతున్నాయి. ఈ యాప్‌లు ఎంట్రెన్స్ బోనస్‌ల పేరుతో యువతను ఆకర్షించి, వారిని అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నాయి. అప్పుల పాలైన యువత, వాటిని చెల్లించడానికి, తిరిగి మళ్లీ బెట్టింగ్స్ ఆడడం కోసం లోన్ యాప్స్‌ను ఆశ్రయిస్తున్నారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా పేజీల్లో విచ్చలవిడిగా ఈ యాప్స్‌కు సంబంధించి ప్రకటనలు దర్శనమిస్తున్నాయి. ఈ ప్రకటనల్లో సోషల్ మీడియా సెలబ్రిటీలే కాకుండా, కాసులకు కక్కుర్తి పడుతున్న సినిమా, క్రీడా సెలబ్రిటీలు కూడా బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్లు చేస్తున్నారు.

అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్న యువత

మొదట కాలక్షేపానికి ఆన్‌లైన్‌లో బెట్టింగ్స్ మొదలు పెడుతున్న యువకులకు, క్రమంగా అది వ్యసనంగా మారుతుంది. మొదటగా ఆన్లైన్ బెట్టింగ్‌లో డబ్బులు వచ్చేటట్టుగా చేస్తారు. అలవాటుగా మారాక, అందిన కాడికి దోచుకుంటారు. రామాయంపేట మండలంలో ఇటీవలి కాలంలో అప్పులపాలై పలువురు యువకులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కారణంగా అప్పులపాలైనట్టు వారి కుటుంబ సభ్యులు చెప్తున్నారు. లోన్ యాప్స్ ఏజెంట్ల వేధింపులు భరించలేక, తీవ్ర మానసిక ఒత్తిడికి గురై బలవన్మరణానికి పాల్పడ్డట్టు వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు..

బెట్టింగ్ యాప్స్ మోసాలు ఇలా

కాలక్షేపం కోసం బెట్టింగ్ ఆడే యువతకు, ఈ యాప్‌లు ముందుగా చిన్న మొత్తంలో గెలుపుని చూపించి, ఎక్కువ డబ్బును ప్రలోభ పెడతాయి. కొత్త యూజర్లకు రూ.1000-5000 వరకు జమ చేస్తారు. కొత్త మిత్రులను ఆహ్వానిస్తే అదనపు బోనస్‌లు ఇస్తారు. కొంతవరకు డబ్బును గెలిపించి, పెద్ద మొత్తంలో పెట్టిన తర్వాత డబ్బంతా కోల్పోయేలా చేస్తారు. తన డబ్బును రికవరీ చేసుకుందామని అప్పులు చేస్తూ, బెట్టింగ్ పెడుతూనే ఉన్నారు.

తెలంగాణలో బ్యాన్ ఉన్నా ప్రత్యేక సర్వర్లతో..

తెలంగాణ ప్రభుత్వం ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిషేధించినప్పటికీ, ఫేక్ లొకేషన్ యాప్‌లు, ప్రత్యేక సర్వర్లను ఉపయోగించి తెలంగాణ రాష్ట్రంలో బెట్టింగ్ యాప్స్‌ను కొనసాగిస్తున్నట్టు తెలుస్తుంది. దీంతో ఆన్లైన్ బెట్టింగ్స్ అడ్డుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్టు తెలుస్తుంది. వీటి సర్వర్లు విదేశాల్లో ఉండడంతోనే అడ్డుకోవడానికి ప్రభుత్వాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు అధికారులు అంటున్నారు.

బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్‌పై చట్టాలు కఠిన తరం చేయాలి

మోసంతో యువతను అప్పుల పాలు చేసి, ఆత్మహత్యలకు కారణం అవుతున్న బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్‌పై చట్టాలు కఠినతరం చేయాల్సిన అవసరం ఉంది. నిషేధం ఉన్నప్పటికీ, కొత్త మార్గాల్లో యువత అరచేతిలోని మొబైల్ ఫోన్‌లోకి వస్తున్న ఇలాంటి యాప్స్ పట్ల, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, పోలీస్ అధికారులు కలిసి, యువతకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా యువత బెట్టింగ్ ఆడి డబ్బులు సంపాదించొచ్చు అనే భ్రమను వదిలేయాలి. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ఇటువంటి యాప్స్‌పై చర్యలు తీసుకోవడం అత్యవసరం.

బీవీఆర్ ఐటిలో అలరిస్తున్న ఈ బాహాసే ఇండియా పోటీలు

ఆటోమేటిక్ ఈ ఎలక్ట్రికల్ వెహికిల్ తయారీలో ఇంజనీర్లు ఎంతో కీలకం
మారుతి సుజుకి సిటిఓ సివి రామన్
బీవీఆర్ ఐటిలో ఈ బాహ సే ఇండియా మూడవరోజు స్టాటిక్ అండ్ డైనమిక్ ఈవెంట్స్



నవతెలంగాణ-నర్సాపూర్
ప్రస్తుత ఆటోమేటిక్ ఈ ఎలక్ట్రికల్స్ వెహికల్స్ తయారీ రంగాలలో ఇంజనీర్స్ పాత్ర ఎంతో కీలకమని మారుతి సుజుకి సిటిఓ సివి రామన్ అన్నారు. నర్సాపూర్ బి.వి.ఆర్.ఐ.టి కళాశాలలో కొనసాగుతున్న ఈ బాహాసే ఇండియా పోటీలు మూడవ రోజున స్టాటిక్ అండ్ డైనమిక్ ఈవెంట్స్ సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మారుతి సుజుకి సిటిఓ సివి రామన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జట్ల విద్యార్థులను, పూర్వ విద్యార్థుల, కమిటీలను సాంకేతిక బృందాలను, న్యాయమూర్తులను కలసి ఈవెంట్ గురించి వాటి ప్రాముఖ్యతను ఎలక్ట్రికల్ ఆటోమెటిక్ రంగాలలో ఉద్యోగ అవకాశాలను ప్రస్తుతం ఆటోమేటిక్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ గురించి తన అనుభవాలను విద్యార్థులతో కలిసి పంచుకొని, విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా ఆటోమెటిక్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ రంగాలలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. మెకానికల్, ఎలక్ట్రికల్ ఎన్నాల్యూమినేషన్ పద్ధతులను పరిశీలించి పలు సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ బాహ సే ఇండియా 2025 మూడవరోజు విద్యార్థులు ముందుకు సాగడం వల్ల ఉత్తేజ పరమైన పరిణామాలు జరిగాయి. ఇంజనీరింగ్ పనితీరు, పరిమితులు ఈవెంట్ యొక్క సాంకేతిక సవాళ్ల నుంచి అధిక అంచనాలతో పోటీ జట్లలో అత్యుత్తమ ప్రదర్శనను అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఖచ్చితమైన పనితీరును ప్రదర్శించడం యాక్సిడెంట్ యుక్తి స్లైడ్ ఫుల్ సస్పెన్షన్ అండ్ ట్రాక్షన్ వంటి కీలకమైన పరీక్షలు నిర్వహించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, డీజీఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజ్, ఏవో సురేష్, ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థినిలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడారు. మండలంలో ఉన్న పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. విద్యావంతుడు నరేందర్ రెడ్డి కరీంనగర్‌లో అందుబాటులో ఉండే వ్యక్తి అని, ఆయనను గెలిపిస్తే ఉన్నత విద్యను పేదలకు అందుబాటులోకి తీసుకొస్తారన్నారు. నిరుద్యోగులకు అండగా ఉండి ఎందరికో ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకొని అందరికీ అండగా ఉంటుందని సుధాకర్ గౌడ్ అన్నారు. వెల్దుర్తి మండలంలో 300 పైగా పట్టభద్రులు ఉన్నారని వారందరూ మొదటి ప్రాధాన్యతగా నరేందర్ రెడ్డికి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాష్ట్ర ఫిషర్ మెన్ కార్యదర్శి తలారి మల్లేష్, పట్టణ అధ్యక్షుడు హాస్లో మల్లేష్ శంకర్ గౌడ్‌తో పాటు మరికొంతమంది ఉన్నారు.

ఆటపాటలతో అంగన్వాడి కేంద్రాలలో విద్య

ఐసీడీఎస్ సూపర్వైజర్ సంతోష.



నవతెలంగాణ-శివ్వంపేట
అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్య బోధన అందించడం జరుగుతుందని ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష అన్నారు. శనివారం మండలంలోని చండి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ఈసిసిఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) డే లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష మాట్లాడుతూ ప్రతి నెల నాలుగో శనివారం అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈసీసీఈ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలరోజులపాటు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నేర్పిన ఆటలు పాటలు, కథలకు, సంబంధించి ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం, పాలు, కోడిగుడ్లు ఇస్తున్నామని చెప్పారు. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాబోధన జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి, విజయలక్ష్మి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

పరీక్షల ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్
విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం మండలం కేంద్రంలోని మహాత్మా గాంధీ, జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్‌లను నిర్వహించాలని, ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. సరుకుల నిల్వ గదిని పర్యవేక్షించి, కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలను, గుడ్ల నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంట గదిని పరిశీలించి, పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని, పోషకాలతో కూడిన శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారికి అందించే భోజనం, తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వెనుక పడి ఉన్న ఏదేని సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



విద్యా వ్యవస్థ పూర్తిగా వ్యాపార ధోరణితో నడుస్తుంది

నవతెలంగాణ-సిద్దిపేట



విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపార ధోరణితో నడవడం తనను తీవ్రంగా కలిసి వేస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుహాసిని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలు మూడు పువ్వులు ఆరు కాయలుగా పూర్తిగా డబ్బు ప్రవాహంతో కొనసాగుతు న్నాయన్నారు. 30 ఏండ్ల తన అనుభవంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సాదాసీదాగా కొనసాగేవి కానీ, ఇప్పుడు రాజకీయ రంగు పూలుముకున్నాయని ఆరోపించారు. విద్యను కార్పొరేటీకరణ చేసిన సంస్థల అధినేతలు ఎమ్మెల్సీగా గెలిచి విద్యా వ్యవస్థను ఎలా కాపాడగలు గుతారని ప్రశ్నించారు. తనను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. మహిళా ఉపాధ్యా యులు తనకోసం ఒకసారి ఆలోచించాలని కోరారు.

విద్యతోనే జీవితాల్లో మార్పు వస్తుంది



నవతెలంగాణ-మిరుదొడ్డి
ఓటమికి తలొగ్గకుండా శ్రమిస్తే జీవితంలో ఎదుగుతారని ప్రముఖ జానపద గాయకుడు ముక్కపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడుకోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఆత్మహ త్యలతో సాధించేది ఏమీ ఉండదని, కష్టాలెన్ని ఎదురైనా, విజయాన్ని సాధించేందుకు నిరంతర ప్రయత్నం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ అర్చన ప్రియదర్శిని, ఉపాధ్యా యులు రవి అంజుమ్ , శ్రీనివాస్, సత్య ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

త్వరలో పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థులకు మిరుదొడ్డి మాజీ సర్పంచ్ రంగనమైన రాములు ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో సౌకర్యాలను మెరుగు పరిచేందుకు తాను ఎల్లవేళల సిద్ధంగా ఉంటానన్నారు.

ఫోక్సో కేసు నమోదైన ఉపాధ్యాయుడు సస్పెండ్

నవతెలంగాణ-కొండపాక



సిద్దిపేట జిల్లా కొండపాక మండలం ఖమ్మం పల్లి ఉన్నత పాఠశాలలో బయో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దేవయ్యను శనివారం డీఈఓ శ్రీనివాస్ రెడ్డి సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలలోని కొంతమంది విద్యార్థులను ప్రాక్టికల్స్ పేరుతో లైంగిక వేధింపులకు పాల్పడని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు దేవయ్యపై ఫోక్సో కేసు నమోదు చేశారు. అధికారుల నివేదికలు, విచారణ అనంతరం ఉపాధ్యాయుడు దేవయ్యను అధికారులు శనివారం సస్పెండ్ చేశారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-జోగిపేట



ఉరి వేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని అందోల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. జోగిపేట ఎస్ఐ పి.పాండు తెలిపిన వివరాల ప్రకారం.. అందోల్ గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ బ్లాక్ నెంబర్ 5లో నివాస ముండే కమల్ శెట్టి సాయికుమార్ (25) ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండడం.. ఇంటి తలుపులు తెరవకపో వడంతో చుట్టుపక్కల నివాసముండే స్థానికులు స్థానిక పోలీసు లకు సమాచారం అందించారు. వెంటనే తలుపులు తెరిచి చూడగా సాయికుమార్ ఫ్యానుకు వేలాడుతూ కనిపించారు. గత రెండు రోజుల క్రితమే మృతుని తల్లి సొంత పని నిమిత్తం వేరే గ్రామానికి వెళ్ళగా, ఇంట్లో ఎవరూ లేనిది చూసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు భావిస్తున్నారు. రెండు రోజుల క్రితమే ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అను మానిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలిం చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అక్రమంగా డంపు చేసిన ఇసుక సీజ్



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి, గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా మోయ తుమ్మెద ,వాగు నుంచి అక్రమంగా మూడు ట్రాక్టర్ల ఇసుకను తీసుకువచ్చి డంపు చేయడంతో సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి డంపును సీజ్ చేసినట్లు మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతి లేకుండా గ్రామానికి చెందిన తుపాకుల శ్రీను, వాగు నుంచి అక్రమంగా మూడు ట్రాక్టర్ల ఇసుక తీసుకువచ్చి, పాత హనుమాన్ గుడి దగ్గర పోతన యాదగిరి, స్థలంలో ఇసుకను డంపు చేసినట్లు తెలిపారు. అక్రమంగా డప్పు చేసిన ఇసుకను గుర్తించి సీజ్ చేసి పంచాయతీ కార్యదర్శికి అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, తదితరులు ఉన్నారు.

చదువుతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి



-డాక్టర్ నిమ్రా తరుణమ్

నవతెలంగాణ-కోహెడ

చదువుతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు నిమ్రా తరుణమ్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ మహమూద్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరవ్వాలని, ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే డాక్టర్లను సంప్రదించాలన్నారు. ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు హాజరవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం మంజుల, ఆశా కార్యకర్తలు కొంకటి అశ్విని, వెల్దండి కవిత, మొగురం పద్మ, పొన్నాల పుష్ప, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆపదలో స్నేహ హస్తం



నవతెలంగాణ-సిద్ధిపేట

బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న తమ స్నేహితుడు రాజుకు అండగా నిలవాలని చిన్ననాటి పాఠశాల మిత్రులు రూ 33 ఆర్థిక సాయం చేసి స్నేహ హస్తం అందించారు. పట్టణంలో భజరంగ్ అల్లం టీ పేరుతో హెూటల్ నిర్వహించి, ఎంతో హుందాగా బ్రతుకుతూ, తనకి తోచిన సాయం నలుగురికి చేస్తూ జీవించేవారు రాజు. అనుకోని పరిస్థితుల్లో విధి వంచించడంతో బ్రెయిన్ ట్యూమర్ బారిన పడ్డారు. దీంతో ఉన్నదంతా ఆయన వైద్యం కోసం ఖర్చు చేశారు కుటుంబ సభ్యులు. అయితే కొన్ని సంవత్సరాలుగా సంపాదన లేక మంచానికే పరిమితం కావడంతో ఇల్లు గడవడం కూడా కష్టంగా మారింది. ఈవిషయం స్నేహితులకు తెలియడంతో డబ్బులు సేకరించి రూ.33 వేల ఆర్థిక సాయం అందించారు.


పాత మిత్రులను కలిసిన మాజీ ఎమ్మెల్సీ



నవతెలంగాణ-నంగునూరు

పాత మిత్రులను కలిసి ఆప్యాయంగా పలకరిస్తూ ఆలింగనం చేసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఎం.డి ఫారుక్ హుస్సేన్. మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామం మీదుగా జాలపల్లికి తన వ్యక్తిగత పనిపై వెళ్తున్న మాజీ ఎమ్మెల్సీ ఎండి ఫారూఖ్ హుస్సేన్ శనివారం గ్రామ చావిడి వద్ద ఆగి పాత మిత్రులను కలిసి తన పాత జ్ఞాపకాలను, ఊరుతో ఉన్న సంబంధాలను, మిత్రులతో కలిసి గుర్తు చేసుకున్నాడు. గత 35 ఏండ్ల క్రితం సర్పంచ్‌గా పనిచేసిన దేవులపల్లి చిన్న బొందయ్యను ఆప్యాయంగా పలకరించి ఆలింగనం చేసుకొని శాలువాతో ఘనంగా సత్కరించారు. బొందయ్యకు ఎప్పటికీ చేదోడుగా ఉంటూ ఆర్థికంగా ఆదుకుంటానన్నారు.

నేడు పద్య కార్యశాల పుస్తకావిష్కరణ మహోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

తడకపల్లి ఆవాస విద్యాలయములో నేడు (ఆదివారం) మధ్యాహ్నం రెండు గంటలకు డాక్టర్ నలవోలు నరసింహారెడ్డిచే పద్య సాహిత్య కార్యశాల, ప్రముఖ పద్యకవి ఎండి. షరీఫ్ రచించబడిన 'నీరాజనం పద్య ఖండకావ్యం ఆవిష్కరణ మహోత్సవము కలదని జాతీయ సాహిత్య పరిషత్ ప్రధాన కార్యదర్శి ఉండ్రాళ్ళ రాజేశం, సభ్యులు నల్ల అశోక్, ఎల్లమ్మలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ.. సాహిత్య కార్యశాల, పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సాహితీ మిత్రులు, సాహితీ ప్రియులు, కవులు, రచయితలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.


మాజీ జెడ్పీటీసీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, తల్లి గిరి మధురమ్మ ఇటీవల మృతి చెందడంతో జెడ్పీటీసీ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చేట్కూరి కమలాకర్ యాదవ్, బెక్కల్ మాజీ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, నాయకులు సుంకోజు శ్రీశైలం, కిషన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

ఉమ్మడి జిల్లా ఆర్టీఐ సోషల్ మీడియా ఇన్చార్జిగా భూపతి



నవతెలంగాణ-నంగునూరు

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశానుసారంగా జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు సూచనతో రాష్ట్ర కమిటీ తీర్మానంతో రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ నిర్ణయం మేరకు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఉమ్మడి మెదక్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జిగా దేవులపల్లి భూపతిని రాష్ట్ర కార్యదర్శి జైన శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. భూపతి మాట్లాడుతూ.. ఈ బాధ్యతను అప్ప జెప్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఉపాధ్యక్షులు ఎటి ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి జైన శ్రీనివాస్, కందికట్ల రాజు ,లింగాల స్వామి ,సిద్ధిపేట మోడల్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-మద్దూరు

మార్చిలో జరిగే ఇంటర్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని. కళాశాల ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంఠరెడ్డి జనార్దన్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


పరీక్ష సమయంకు ముందుగా రావాలి



నవతెలంగాణ-తొగుట

గురుకుల పాఠశాలలో బాక్ లాక్ సీట్లకు అడ్మిషన్ పొందుటకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థిని విద్యార్థులు పరీక్ష సెంటర్‌కు సమయం ముందుగా చేరుకోవాలని తొగుట రాంపూర్ పాఠశాల టీజీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్-జెసి (బాలికల) ప్రిన్సిపాల్ అజ్మత్ బేగం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అన్ని సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, 6వ, 7వ, 8వ, 9వ తరగతిలో గల బాక్ లాక్ సీట్లకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నేడు నిర్వహించనున్నారు. పరీక్ష సమయం ఉదయం 11 గం నుంచి మా 01 వరకు నిర్వహిస్తారని అన్నారు. కావున పరీక్ష రాసే విద్యార్థిని విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఆధార్ కార్డు, బ్లు ఆర్ బ్లాక్ పెన్ తీసుకొని నేడు ఉదయం 10 గం.లోపు పరీక్ష కేంద్రంలోనికి రావాలని పిలుపునిచ్చారు.

ఎంపీయూపీఎస్ ఆర్అండ్ఆర్ పాఠశాలకు ఫర్నిచర్ అందజేత



-అనంతోజ్ లాస్య (భార్గవి) శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్

ఎంపీయూపీఎస్ ఆర్ అండ్ ఆర్ పాఠశాలకు బీరువా, ఫర్నిచర్, చైర్స్ అందజేత గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ పాఠశాలలో ఇంతకు ముందు ఆరో తరగతి వరకు చదువుకున్న అనంతోజ్ లాస్య (భార్గవి) శ్రీనివాస్ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ తాను చదువుకున్న పాఠశాలకు ఏ విధంగానైనా సాయం చెయ్యాలని అనుకోని జనవరి 26 పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉపాధ్యా యులకు బుక్స్, రిజిస్టర్ పెట్టుకోవడానికి క్లాస్ రూమ్‌లలో ఫర్నిచర్స్ లేవని శనివా రం బీరువా, 7 టేబుల్స్, ఏడు చైర్స్ అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి, సీఆర్ పి చంద్రశేఖర్, సిరిమిళ్ళ అశోక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

- జిల్లాలో 67 పోలింగ్ కేంద్రాలు
- 35967 ఓటర్లు



నవతెలంగాణ-సిద్దిపేట

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్స్, నల్లగొండ వరంగల్ ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీకి ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 27న పోలింగ్ జరగనుండగా, జిల్లా మొత్తంలో 67 పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని మండల కేంద్రంలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాట్లు చేశారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నట్లు అధికారులు తెలిపా రు. సిద్దిపేట జిల్లాలోని పోలింగ్ కేంద్రాల కు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేయను న్నారు. పోలింగ్ అనంతరం అధికారులు నేరుగా కరీంనగర్‌లోని అంబే ద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసీవింగ్ సెంటర్‌లో పోలింగ్ సామా గ్రినీ అందించనున్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించా రు. పోలింగ్ పై అధికారుల కు శిక్షణలు పూర్తి చేశారు.

35,967 ఓటర్లు.. 67 పోలింగ్ కేంద్రాలు...

కరీంనగర్ మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 32589 మంది, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3212 మంది ఓటు హక్కును కలిగి ఉన్నారు. పట్టభద్రుల కోసం 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయుల కోసం 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా నల్లగొండ వరంగల్ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 166 ముంది ఉపాధ్యాయులు జిల్లాలో ఓటు హక్కును కలిగి ఉన్నారు. వీరి కోసం 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు పట్టభద్రు ల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఇద్దరు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రశాంతంగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ అను రాధల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లును చేస్తున్నారు.

విద్యార్థుల ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో శనివారం గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యం లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వీట్స్, పులిహెూర, చికెన్, మటన్‌ఫ్రై, జొన్నరొట్టెలు, నువ్వుల లడ్డూలు, డబుల్‌కామీటా, మంచూరియా, తదితర వంటకాలు చేసి అమ్మకాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆహార పదార్థాలను స్వయంగా తయారు చేసుకోవడం ద్వారా పోషక విలువలను నాణ్యతను కోల్పోకుండా ఉంటాయని, అలాగే వ్యాపారం చేసే విధానం అందులో లాభనష్టాలను తెలియజేయడమే ఫుడ్ ఫెస్టివల్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. నేటి సమాజంలో అధిక లాభాలు ఆశించి ఆహారాన్ని కల్తీ చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటిపాముల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తాటిపాముల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

అగ్గి తెగులు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

వరిలో అగ్గి తెగులు నివారణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున సూచించారు. శనివారం మండలంలోని పెద్ద మాసాన్ పల్లి గ్రామం వరి పంట పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వరి పంట చిరు పొట్ట దశ నుంచి కంకి పాలు పోసుకునే దశలో ఉందని తెలిపారు. అక్కడక్కడ అగ్గి తెగులు గమనించామని చెప్పారు. ఈ తెగుళ్ల ప్రధానంగా గట్లపై ఉన్న కలుపు మొక్కల నుంచి ప్రధాన పొలంలోకి వ్యాపిస్తాయన్నారు. వెన్నుల మెడ భాగంలో ఈ తెగులు ఆశించి వెన్నులు విరిగిపోతాయని, తాళ్ల గింజలు ఏర్పడి అవకాశం ఉంటుందన్నారు. అగ్గి తెగుల ఉధృతిని ఆకుమచ్చ దశలోనే నివారించకపోతే తరువాత దశ అయిన మెడ విరుపు తెగులుగా మారిపోయి అధిక మొత్తంలో నష్టాన్ని కలగజేస్తయని తెలిపారు. అగ్గి తెగులు నివారణ ఎకరాకు ఐసోప్రోథ యోలేన్ 300 మి.లీ, ట్రైసైక్లోజోల్ మ్యాంకోజెబ్ 500 గ్రా, కాసుగామైసిన్ 500 మి. లీ పిచికారి చేయాలని సూచించారు. రైతులు మధ్యాహ్నం మూడు తర్వాత పిచికారి చేసుకున్నట్లయితే మంచి ఫలితాలను పొందవచ్చు అన్నారు. ప్రధాన పొలంలోనే కాకుండా గట్ల పైన ఉన్న కలుపు మొక్కల పైన కూడా ఈ మందులు పిచికారి చేసి నట్లయితే తెగుళ్ళను పూర్తిగా నివారించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరు లు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్స్, కంపు కంపు





నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దుతామంటూ అధికారులు గొప్పలు చెప్పుకోవడమే తప్ప ఆ దిశగా కృషి చేయడం లేదు. దీంతో స్వచ్ఛ దుబ్బాక లక్ష్యం నీరుగారిపోతుంది. "ప్రజలు బహిరంగంగా మూత్ర విసర్జన చేయడం నిషేధం.. మరుగుదొడ్లనే వినియోగిం చుకోవాలి. లేకపోతే జరిమానా విధిస్తాం" అంటూ ఘనంగా ప్రచారం చేస్తున్నప్పటికీ, వాటిని పర్యవేక్షించి ఆచరణలో పెట్టాల్సిన మున్సిపల్ అధికారుల పనితీరు మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. దుబ్బాక పట్టణ కేంద్రంలోని పలు ప్రాంతాల్లో రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్స్ కంపు కొడుతున్నాయి. కొన్నిచోట్ల టాయిలెట్స్‌కు తాళాలు వేసి ఉండడం, మరికొన్ని చోట్ల శుభ్రపరిచే వారు లేకపోవడంతో అధ్వానంగా తయారయ్యాయి. పట్టణంలోని రామసముద్రం చెరువు కట్ట, పెద్ద చెరువు కట్ట వద్ద ఉన్న ఈ పబ్లిక్ టాయిలెట్లు నిర్వహణ కొరవడి దారుణంగా ఉన్నాయి. ఇతర ప్రాంతాల నుంచి దుబ్బాక పట్టణ కేంద్రానికి వచ్చే మహిళలు ఆ టాయిలెట్లను ఉపయోగించుకోలేక, ఇతర ప్రదేశాలకు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పల్లెల్లో కంటే మున్సిపాలిటీలో మరుగుదొడ్లను వినియోగించుకునేందుకు వీలు లేకుండా ఇలా దారుణంగా ఉండడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ అధికారులు ఇకనైనా స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ ను శుభ్రం చేయించడంతో పాటుగా వాటి నిర్వహణను పర్యవేక్షించాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

పిల్లల ఉపాధి కోసం కంప్యూటర్ శిక్షణ ఎంతో దోహదం



-ఎన్ఆర్ఐ పెడుతల ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

భవిష్యత్తులో పిల్లల ఉపాధి కోసం కంప్యూటర్ శిక్షణ ఎంతో దోహదపడు తుందని చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన విశ్రాంత ప్రొఫెసర్ ఇన్ కంప్యూటర్ సైన్స్ ఎన్ఆర్ఐ పెడుతల ప్రతాప్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రూ.4 లక్షల 62 వేల విలువ గల పది కొత్త మోడల్ కంప్యూటర్ సిస్టమ్‌తో కూడిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఎన్ఆర్ఐ దంపతులు పెడుతల బాలమణి-ప్రతాప్ రెడ్డి ఏర్పాటు చేశారు. అదే విధంగా కళాశాలలోని గ్రంథాలయంలో పుస్తకాల కోసం రూ.లక్ష అందజేస్తామని హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ప్రణీత మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు, ఉపాధి నిర్మాణానికి అలాగే కంప్యూటర్లో స్కిల్స్, అధనాతన కోర్సులు నేర్చుకోవడానికి ఈ సాయం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో కళాశాల విద్యార్థులకే కాక చుట్టూ ఉన్న గ్రామాల్లో నివసించే ఇంటర్ విద్యార్థులకు కూడా ఉచిత కంప్యూట.ర్ శిక్షణ ఇవ్వనున్నట్లు కంప్యూటర్ విభాగం హెచ్ఓడీ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ఎన్ఆర్ఐ దంపతులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్త్యాల మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి





నవతెలంగాణ-నంగునూరు

ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని మండల ఇంచార్జిలు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్, టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పెట శంకర్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శుల తో మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించి సకాలంలో జాబు క్యాలెండర్, గ్రంథాలయల పునరుద్ధరణ విశ్వవిద్యాలయాల అభివృద్ధి చేసుకుం దామని పిలుపునిచ్చారు. ప్రయివేట్ విద్యాసంస్థల ఉద్యోగుల బాసటగా నిలిచి మోడల్ స్కూల్, కేజీబీవీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించు కోవాలంటే మన ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, బీసీ సెల్ మండల అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

ఆల్ఫోర్స్ విద్యాసంస్థలతో వేలాది మందికి ఉజ్వల భవిష్యత్ అందించారని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు స్థాపించి, వేలాది మందికి విద్యా బోధన చేసిన విద్యావేత్త నరేందర్ రెడ్డినీ ఘన విజయం సాధించేలా సమష్టిగా కృషి చేయాలన్నారు. గజ్వేల్ పట్టణంలో పట్టభద్రులను కలిసి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుకు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, ఎన్నెల్లి స్వామి, చంద్రా రెడ్డి పాల్గొన్నారు.

బ్రతుకుతెరువు కోసం ఎదురు చూపులు..



నవతెలంగాణ-గజ్వేల్

జీవనోపాధి కోసం గత దశాబ్ద క్రితం ఐదు ఎకరాల్లో రెండు వేల ఈతవనం ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారు. గజ్వేల్ మండలం అమ్మదిపూర్ గ్రామంలో ఆ ఈతవనం ద్వారా 300 మంది కల్లుగీత కార్మికులు రోజుకు 60 లీటర్ల కళ్ళు ఈ చెట్ల ద్వారా తీసి విక్రయిస్తు, రోజుకు దాదాపు రూ 4 వేల వరకు కల్లు వక్రయాలు జరిగి ఉపాధి పొందుతు, బ్రతుకుతెరువును వెల్లదిస్తున్నారు. వనంలో గుర్తుతెలియని వ్యక్తులు మంటలు పెట్టి బూడిద చేశారు. దీంతో జీవనోపాధిని కోల్పోయి ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాయ కష్టం చేసుకోలేని పరిస్థితిలో ఈత వనంను ఏర్పాటు చేసుకున్నామని కార్మికులు ఆవేదన చెందారు. కాగా ఈత చెట్లను దగ్ధం చేసిన వ్యక్తులను వెంటనే గుర్తించి చర్యలు చేపట్టాలని కళ్ళు గీత కార్మికులు డిమాండ్ చేశారు. ఇటీవల ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ సిఐ సైదా సంఘటన సందర్శించారు. ఈతవనం చుట్టూ సీసీ కెమెరా లను ఏర్పాటు చేసుకుంటే భద్రత ఉంటుందని సూచనలు సలహాలు ఇచ్చారు.

ప్రభుత్వం ఆదుకోవాలి.



కల్లుగీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి. ఉపాధి కోల్పోవడంతో డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాము. గత పది ఏండ్ల క్రితం ఏర్పాటు చేసుకున్న ఈత వనంతో డబ్బులు సంపాదించేవారము ఇప్పుడు అది దగ్ధం కావడంతో ఉపాధి లేక ఇబ్బందులు ఎదుకుంటున్నాము. ప్రభుత్వం సాయం చేయాలి.

-కొత్తపల్లి నర్సాగౌడ్.

కార్మికులకు ఉపాధి కల్పించాలి



కల్లుగీత కార్మికులు ఏర్పాటు చేసుకు న్న ఈతవనం కాలిపోవడంతో ఉపాధి లేక రోడ్డున పడ్డాము. తిరిగి ఈత వనము నాటుకునేలా ప్రభుత్వం సాయం అందించాలి. అనేకమందికి ఉపాధి ఉన్న ఈతవనం కాలిపోవడంతో ఉపాధి లేకుండా పోయింది. ప్రభుత్వం కార్మికులకు ఉపాధి కల్పించాలి.

-కొత్తపల్లి ఎల్లా గౌడ్

అంతర్ జిల్లా బైకల దొంగ అరెస్ట్



-ఐదు బైక్‌లు స్వాదీనం

- సిద్దిపేట ఏసీపీ మధు

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

అంతర్ జిల్లా బైకల దొంగ అరెస్ట్ చేసి, ఐదు బైక్‌లను స్వాదీనం చేసుకున్నట్లు సిద్ధిపేట ఏసీపీ మధు తెలిపారు. శనివారం ఆయన దొంగతనాలకు సంబందించిన వివరాలను వెల్లడించారు. సిద్దిపేట పట్టణం టెలికమ్ నగర్‌కి చెందిన సన్నవల దయానందం బైక్‌ను ఎత్తుకెళ్లినట్లుగా ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన టూటౌన్ సీఐ ఉపేందర్ తన సిబ్బంది కనకరాజు, ప్రశాంత్ లతో కలసి రాజీవ్ రహదారిలో డబల్ బెడ్ రూమ్ కాలనీ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామానికి చెందిన ఆస సుదర్శన్ అనుమానస్పదంగా కనపడడంతో, అతన్ని పట్టుకుని విచారించగా, పలు చోట్ల బైక్‌ల దొంగాతనాలు చేసినట్లు అంగీకరించాడని, అతన్ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి 5 బైక్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతను గతంలో కూడా సిద్దిపేట వన్ టౌన్, టూ టౌన్ పరిధిలో దొంగతనాలు చేసి, జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు.

భవిష్యత్తుకు విద్యార్థి దశ కీలకం



-అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త

-100 సమాచారం ఇస్తే వివరాలు గోప్యం

-హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : విద్యార్థి దశ విద్యార్థుల యొక్క భవిష్యత్తు మార్చుకునేందుకు చాలా కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ సూచించారు. శనివారం కేజీబీవీ స్కూల్‌లో విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల పై హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, హుస్నాబాద్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, ల సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపల్ మమత, ఉపా ధ్యాయులు హు స్నాబా ద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

24న ఆలయ ద్వార తోరణం ప్రారంభం

-ఆలయ కమీటీ సభ్యులు

నవతెలంగాణ-మిరుదొడ్డి

మండలంలోని లక్ష్మీ నగర్ గ్రామంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ద్వార తోరణం(కమాన్) ఈనెల 24న ప్రారంభోత్సవం ఉన్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన చిప్ప మల్లయ్య తన సొంత డబ్బులతో కమాన్ నిర్మాణం చేయించారన్నారు. సుమారు రూ.6 లక్షలతో ద్వార తోరణం నిర్మించిన చిప్ప మల్లయ్యకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కమాన్ ప్రారంభోత్సవానికి గ్రామస్తులతోపాటు శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కనకారెడ్డి భూపాల్ రెడ్డి, శివకుమార్, ఆకుల రాజు , జితేందర్ మల్లయ్య, ఎల్లం పలువురు పాల్గొన్నారు.



చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు





నవతెలంగాణ-తొగుట

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎస్ఐ రవికాంత్ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం వెంకట్రావు పేట, కాన్గల్ గ్రామాలన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వ హించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాల ని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్

రాబోవు స్థానిక ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలందరూ కలసిమెలసి ఉండాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మీనాజీపేట్ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలు ఐదు సంవత్సరాలకు ఒక్కసారి మాత్రమే వస్తాయని ఎప్పుడు కలసి ఉండే మీరు ఎన్నికల పేరుతో గొడవలు పెట్టుకోవద్దని సూచించారు. గ్రామంలో చట్ట వ్యతిరేక కార్యాక్రమాలు నిర్వహిమచినట్టైతే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలపట్ల జాగ్రత్త వహించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

26న రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు

-మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్

నవతెలంగాణ-మిరుదొడ్డి

26న మహా శివరాత్రిని పురస్కరించుకొని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ తెలిపారు. అక్బర్పేట- భూంపల్లి మండలం మోతే గ్రామంలోని ఆ దేవాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రెండు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు జాతర మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

దళిత కాలనీకి త్రాగు నీరు అందించాలి

-కేవీపీఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు పోట్టోల్ల దాసు

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో 8వ వార్డు దళిత కాలనీలో మిషన్ భగీరథ నీటి సరఫరా అందించాలని కేవీపీఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు పోట్టోల్ల దాసు శనివారం ఎంపీడీవో అశోక్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు ఏండ్ల క్రితం పైపులైన్ డ్యామేజ్ అయిందని, దాదాపు పది కుటుంబాలకు నీటి సరఫరా లేకుండా పోయిందని అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పంచాయతీ అధికారులకు మిషన్ భగీరథ ఏఈకి పలు మార్లు దృష్టికి తీసుకెళ్ళిన ఫలితం లేదన్నారు. ఎండాకాలంలో నీటిఎద్దడిని గుర్తించి దళిత కాలనీకి నీటి సరఫరా చేయాలని ఆదికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు డైరక్టర్ పరుశురాం, తదితరులున్నారు.

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

-అదుపులో 6 గురు పేకాట రాయుళ్లు..పరారీలో మరో ఇద్దరు

-రూ.6,480 నగదు, 5 మొబైల్ ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరీధిలోని దాచారం గ్రామ శివారులో నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం రాత్రి సమయంలో పేకాట స్థావరంపై దాడి చేసి 6 గురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నామని మరో ఇద్దరు పేకాట రాయుళ్ల పరారయ్యారని శనివారం టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. పేకాట స్థావరం వద్ద రూ.6,480 నగదు, 5 మొబైల్ ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

నార్కటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు

నవతెలంగాణ-తొగుట



తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావుపేట, తొగుట మండల కేంద్రంలో గంజాయి, ఇతర మత్తుపదార్థాల నివా రణ గురించి నార్కటిక్స్ డాగ్స్ తో కిరాణా షాపు లు, హెూటల్స్, ఇతర అనుమానస్పద ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవికాంత్ రావు మాట్లాడుతూ.. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే సమాచారం అందించాలని కోరారు. మత్తుపదార్థాలు అమ్మిన, విక్రయించిన వెంటనే డయల్ 100, తెలంగాణ యాంటీ నార్క టిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908, సిద్దిపేట రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కానిస్టేబు ళ్ల అజయ్ కుమార్, శ్యామ్ సుందర్ రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో శ్రమిస్తే విజయం అనివార్యం

నవతెలంగాణ-బెజ్జంకి



విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతతను అలవర్చుకుని పట్టుదలతో శ్రమిస్తే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంలో విజయం అనివార్యమని వ్యక్తిత్వవికాస నిపుణులు సంపత్ కుమార్, సైకాలజిస్ట్ రమాదేవి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎల్లంపల్లి ఆదర్శ విద్యాలయంలోని విద్యార్థులకు న్యూఏజ్ ఫౌండేషన్ అధ్వర్యంలో ఒత్తిడి జయించే మార్గాలపై అవగాహన కల్పించారు. బోధన సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీకి ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ఉమ్మడి జిల్లా ఎంపీ మాధవనేని రఘునందన్ రావును ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఆయనను కలిసి త్రిశక్తి దేవాలయ విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానించి, పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామంలో త్రిశక్తి సముదాయ దేవాలయాలను నిర్మించుకున్నామని తెలిపారు. పెద్దమ్మ, నల్లపోచమ్మ, మహంకాళి, దేవాలయ విగ్రహ ప్రతిష్టలు ఏర్పాటు చేసుకున్నమన్నారు. వచ్చేనేల మార్చి 3 తారీకు నుంచి విగ్రహ ప్రతిష్ట, గ్రామ దేవతలకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమనికి ఎంపీ రఘునందన్ రావు రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు దేవులపల్లి మనోహర్ యాదవ్, కదుల్ల దేవేందర్, కాటు చిన్నరాజు, రాజు, భాస్కర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ శ్రేణుల ఘన సన్మానం

నవతెలంగాణ-బెజ్జంకి



బీఎస్పీ సెంట్రల్ కో ఆర్డినేటరుగా నియమితమైన నిషాని రామచంద్రం తొలిసారి మండల కేంద్రానికి రావడంతో శనివారం మండల బీఎస్పీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అంబేడ్కర్, శివాజి విగ్రహలకు బీఎస్పీ సెంట్రల్ కో-ఆర్డినేటర్ నిషాని రామచంద్రం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సత్యార్జునా గార్డెన్ యందు ఏర్పాటు చేసిన సమావేశంలో రామచంద్రంను మండల నాయకులు శాలువ కప్పి సన్మానించారు. నియోజకవర్గ, మండల బీఎస్పీ నాయకులు హాజరయ్యారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత సంయుక్త అధ్వర్యంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సమన్వయకర్త పుల్లూరి శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సాయంతో వీణ వివాహానికి 50 కిలోల బియ్యం అందించినట్లు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. వైశ్యభవన్ గోశాలలో గోవులకు ఆహారంగా ఆకుకూరలు, కూరగాయలు అందించినట్లు తెలిపారు. వాసవి క్లబ్ నిరుపేదలకు సేవ చేస్తుందని, కుల మతాలకతీతంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మెన్ పూల్లూరి శశాంక్, డిఎస్ఓ చింత రాజేంద్రప్రసాద్, జోన్ చైర్మెన్లు చకిలం రవి, అర్వపల్లి హరికిరణ్, పూర్వ అధ్యక్షురాలు, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల మహా గర్జనను విజయవంతం చేయాలి

-జిల్లా కోర్ టీమ్ సభ్యుడు రంగు భరత్

నవతెలంగాణ-చిన్నకోడూరు



కరీంనగర్ పట్టణంలోని సర్కస్ గ్రౌండ్ యందు నేడు కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ మహా గర్జనను విజయవంతం చేయాలని జిల్లా కోర్ టీమ్ సభ్యులు రంగు భరత్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్మింహించిన సన్నాహక సమావేశంలో పట్టభద్రుల మహా గర్జనను కరపత్రాలను భరత్ అవిష్కరించారు. మహా గర్జన సభకు ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ హజరవుతున్నారని పట్టభద్రులు పెద్ద ఎత్తున హజరై విజయంతం చేయాలని భరత్ విజ్ఞప్తి చేశారు.మండల భాద్యులు నముండ్ల శ్రవణ్ కుమార్,మహమ్మద్ అజరుద్దీన్,చెప్యాల సంతోష్,కనపర్తి రాంనారాయణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

భూ రిజిస్ట్రేషన్‌లు వేగవంతం చేయాలి

-రూరల్ ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించిన పీడీ (సీఎంఆర్ఓ) సీసీఎల్ఏ

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



భూ రిజిస్ట్రేషన్లు ఏటువంటి జాప్యం లేకుండా వేగవంతం చేసి రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని పిడి సీఎంఆర్ఓ (సీసీఎల్ఏ) మంద మకరందు (ఐఏఎస్) అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్‌లో జరుగుతున్న భూ రిజిస్ట్రేషన్, తదితర పనుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఎదురయ్యే సమస్యలను, వాటి పరిష్కారాలను గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఎమ్మార్వో వెంకటరెడ్డి, తదితరు అధికారులు పాల్గొన్నారు.

స్వేరోస్ రాష్ట్ర కమిటి సభ్యునికి పరామర్శ

నవతెలంగాణ-బెజ్జంకి




మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామానికి చెందిన స్వేరోస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొర్ర సురేశ్ కుమార్ మాతృమూర్తి బుచ్చవ్వ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందింది. శనివారం స్వేరోస్ నెట్ వర్క్ చీఫ్ కన్వీనర్ బలుగూరి దుర్గయ్య, రాష్ట్రాధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పీపీఎల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మెట్ల శంకర్,స్వేరో నెట్వర్క్ జిల్లా అధ్యక్షుడు ఉప్పులేటి బాబు హాజరయ్యారు.

ప్రభుత్వ నిర్ణయంతో..

కంది రైతులకు కష్టాలు



- ఎకరాకు 3.3 క్వింటాళ్ల కొనుగోలు మాత్రమే..
- మిగతాది ఎక్కడ అమ్ముకోవాలి
- ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు



ప్రభుత్వం పప్పు దినుసుల పంటలు పండించాలని రైతులను చైతన్యం చేస్తున్నప్పటికీ, ప్రభుత్వ మాట విని రైతులు పండించిన పంటను మాత్రం ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.అప్పుడో మాట... ఇప్పుడో మాట ప్రభుత్వం మాట్లాడుతూ రైతులను ఆందోళనకు గురి చేస్తుంది. నమ్మి పండిస్తే నిండా ముంచి మా బ్రతుకుల మీద బండరాయి వేసిందని రైతుల ఆవేదన. ఆశ చూపి అమాంతం మింగినంత పని చేసినట్లు ప్రభుత్వం తీరుందని ఆగ్రహం వ్యక్తం చేసిన వైనం. ఆ కోవాకు రైతులు ఎవరు అంటే సిద్దిపేట జిల్లాకు చేందన కంది రైతులు.

నవతెలంగాణ-సిద్దిపేట

ఒక ఎకరంలో పూర్తిస్థాయి కంది పంట వేస్తే 5 నుండి 7 క్వింటాళ్ల వరకు కందుల దిగుబడి వచ్చే అవకాశం ఉన్నది. పంట వేసే ముందు అధిక దిగుబడి వస్తుందని, పండించిన మొత్తం పంటను ప్రభుత్వం కొంటుందని, రైతులు నష్ట పోకుండా మంచి మద్దతు ధర కల్పించి కొంటామని ప్రభుత్వ రైతులకు చెప్పింది. కానీ ఇప్పుడు ప్రభుత్వ మాత్రం ఈసారి ఎకరాకు 3.3 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకోన్నది.దీంతో జిల్లాలో ఉన్న రైతులు ఆందోళనకు గురై మిగతా పంటను ఎక్కడ అమ్ముకోవాలని, వేరే దగ్గర అమ్ముకుంటే అక్కడ మద్దతు ధర వస్తుందో లేదో తెలవదని కంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అప్పుడో మాట ఇప్పుడో మాట చెప్పి మమ్మల్ని మోసం చేయకుండా పంటకు ముందు చెప్పిన మాటా కట్టుపడి పండిన పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ అనుమతి వస్తే కొనుగోలు చేస్తాం..

ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎకరాకు 3.3 క్వింటాళ్లు మాత్రమే తీసుకోవాలని అనుమతులు వచ్చాయి. రైతులు తమ పంటను మొత్తం కొనుగోలు చేయాలని కోరుతున్నారు. వారి కోరికను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వానికి లేఖ ద్వారా తెలియజేశాము. ప్రభుత్వం నుంచి అనుమతి వస్తే తప్పనిసరిగా కొనుగోలు చేస్తాము.

-క్రాంతి, మార్క్ ఫెడ్, డిఎం, సిద్దిపేట.

పండిన పంటను పూర్తిగా కొనుగోలు చేయాలి



రైతులు పండించిన కందులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి. నేను నాలుగు ఎకరాల్లో కంది పంట వేశాను. 11.5 క్వింటాళ్ల వరకు కందులు పండినై. ఒక ఎకరాకు 6 నుంచి 7 క్వింటాళ్ల కందులు పండుతాయి. పండిన పంటను మొత్తము ప్రభుత్వం తీసుకోవాలి.

-గురువారెడ్డి, రైతు, పెద్ద చెప్యాలా.



22, 810 క్వింటాళ్ల కొనుగోళ్లకు అనుమతి

జిల్లా వ్యాప్తంగా 7023 ఎకరాల్లో రైతులు కంది పంటను సాగు చేశారు. సుమారు 43000 క్వింటాళ్ల కందుల వచ్చే అవకాశం ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ మాత్రం 22,810 క్వింటాళ్ల కందులు కొనుగోలు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. మిగతా 21 వేల క్వింటాళ్ల కందులు ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. ప్రభుత్వం కందులకు రూ.7550 మద్దతు ధరను ప్రకటించగా, ప్రయివేట్ వ్యాపారులు రూ.6500 నుంచి రూ.6800 వరకు మాత్రమే ధరను పెట్టి కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోవడంతో నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ ఆందోళన చెందుతున్నారు.

6 సెంటర్ల ద్వారా కొనుగోలు

జిల్లా వ్యాప్తంగా కందులు కొనుగోళ్లకు మార్క్ ఫెడ్ అధికారులు ఆరు కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేశారు. హుస్నాబాద్, సిద్దిపేట, చేర్యాల, గజ్వేల్ కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి కందులను కొనుగోలు చేస్తుండగా, దుబ్బాక, బెజ్జంకిల సెంటర్లకు మాత్రం కందులు రాకపోవడంతో కొనుగోలు చేయడం లేదని అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 3436 క్వింటాళ్ల కందులను 708 మంది రైతుల నుండి కొనుగోలు చేశారు.

ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో రైతు నష్టపోతున్నారు



ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో, ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. ఒక ఎకరంలో ఐదు నుంచి ఏడు క్వింటాళ్ల కందుల పండుతాయని ప్రభుత్వానికి తెలిసినప్పటికీ, 3.3 క్వింటాళ్ల కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకోవడం ఏమి ఆలోచన చేసినట్లు. రైతు రాజ్యం అంటే ఇదేనా.. పండిన పంటను మొత్తం కొనుగోలు చేయాలి.

-అముదాల మల్లారెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు

దేవాలయాల రక్షణకు సీసీ కెమెరాలు తోడ్పాటు

- తొగుట సీఐ షేక్ లతీఫ్

నవతెలంగాణ-రాయపోల్



గ్రామాలలో దేవాలయాల రక్షణకు సీసీ కెమెరాలు తోడ్పాడుతాయి, అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలు నియంత్రించవచ్చని, నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక మాత ఎల్లమ్మ ఆలయంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతితో కలిసి సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుంచి సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా పలు దేవాలయాలలో దొంగతనాలు జరుగుతున్నాయని, ఆ దేవాలయాలలో, గ్రామాల్లో సిసి కెమెరాలు లేకపోవడంతో నిందితులను పట్టుకోవడం కష్టమవుతుం దన్నారు. గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాయపోల్ ఎస్సై రఘుపతి సీసీ కెమెరాల యొక్క ప్రాధాన్యత, నేరాల నియంత్రణ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రామారం గౌడ సంఘం వారు ముందుకు వచ్చి ఎల్లమ్మ దేవాలయంలో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రామారం గౌడ సంఘం అధ్యక్షులు శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ మహేష్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నిరుద్యోగుల భవిత్యానికి కాంగ్రెస్ కృషి

నవతెలంగాణ-బెజ్జంకి



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేండ్లు పరిపాలన సాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల ఆశయాలను విస్మరించిదని, రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనతికాలంలో నిరుద్యోగుల భవిత్యానికి కృషి చేసిందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వడ్లూర్, గూడెం గ్రామాల్లో మండల కాంగ్రెస్ శ్రేణులు పట్టభద్రులను క్షేత్రస్థాయిలో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎన్నుకోవాలని ఓట్లు అభ్యర్థించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కొంరయ్య, డైరెక్టర్ పులి సంతోష్, నాయకులు బోనాల ఐలయ్య, బైర సంతోష్, పులి రమేష్, బెజ్జంకి అనిల్ పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరు మృతి

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



అనారోగ్యంతో పాటు అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన శనివారం హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపే వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోనాల శ్రీనివాస్ (50) మృతి చెందాడు. గత కొన్ని రోజులుగా హుస్నాబాద్‌లో కిరాయికి ఉంటూ గ్రామంలోని తన సొంత భూమి 3 ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటున్నాడు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో శ్రీనివాస్ పొలానికి పిచికారి చేసేందుకు తీసుకువచ్చిన పురుగుల మందు తాగాడు. ఇంటికి వచ్చిన భార్య పురుగుల మందు తాగడాన్ని గమనించి వెంటనే వరంగల్ ఏంజిఏంకు తరలించారు. చికిత్స పొందుతున్న శ్రీనివాసును మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. భార్యా పద్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతునికి పోస్టుమార్టం నిర్వహించారు. మృతునికి భార్య పద్మ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మాతృభాషపై అవగాహన

నవతెలంగాణ-గజ్వేల్

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ మాస్టరింగ్ ది ఆర్ట్ ఆఫ్ కమ్యూనికేషన్‌పై వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్, చైర్‌పర్సన్ ప్రొఫెసర్ అనితా అబ్రహం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మాతృభాషా దినోత్సవాన్ని చేసుకోవడం మన అస్తిత్వాలు, సంస్కృతులను రూపుమాపడంలో మాతృభాషల ప్రాముఖ్యతను తెలిపారు. ఇంగ్లిష్ విభాగాధిపతి కె .కమలా క్రిస్టియానా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీలత, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి, జయరాజు, జె.ఉమారాణి, డాక్టర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చారు

- బీజేపీ అభ్యర్థి గెలిస్తే ఒరిగేది ఏమీ లేదు
- దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పేద ప్రజల ఇబ్బందులు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకుందాం

నవతెలంగాణ- సిద్దిపేట



రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉన్నప్పటికీ మొన్నటి బడ్జెట్‌లో రాష్ట్రానికి గుండా సున్న నిధులు తెచ్చారని, బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపిస్తే రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదని, పేద ప్రజల ఇబ్బందులు తెలిసిన విద్యావేత్త ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కోరారు. పట్టణంలోని శక్తి గార్డెన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వస్తున్నానని మాట్లాడాడు కానీ, వారికి అభ్యర్థులే కరువయ్యారన్నారు. ఎంపీ ఎన్నికలలో బిఆర్ఎస్ క్రాస్ వోటింగ్ చేపించి బిజెపి అభ్యర్థులు గెలిచేందుకు కృషి చేశారని, ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా క్రాస్ ఓటింగ్ చేయించడానికి బిఆర్ఎస్ చూస్తుందని, పట్టభద్రులు ఆలోచించి విద్యావేత్త నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రఘునందన్ రావు ఎన్నికల సమయంలో కేంద్రం నుంచి నిధులు తెస్తానని గెలిపించాలని కోరారని, ఎన్ని నిధులు తెచ్చారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రాన్ని పట్టించుకోరని, బండి సంజయ్ గతంలో బిఆర్ఎస్ నాయకులను తిట్టేవాడని, ఇప్పుడు ఎందుకు తిట్టడం లేదని ప్రశ్నించారు. బిజెపి, బీఆర్ఎస్ మధ్య అనుబంధం ఏమిటన్నారు. వ్యాపారవేత్తలను గెలిపిస్తే వ్యాపారం గురించి ఆలోచిస్తారని, పేదల గురించి తెలిసిన వ్యక్తి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానం మనదని, ఆ స్థానాన్ని మనం తిరిగి నిలబెట్టుకుందామని పట్టభద్రులను కోరారు. అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఒకే సంవత్సరంలో 56 వేల ఉద్యోగాలను ఇచ్చాడని, 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పిస్తాడని, పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏమి చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ కాకకు అభ్యర్థులే దొరకలేదన్నారు. సీఎం యువత, విద్యార్థుల గురించి ఆలోచించే వ్యక్తి అని, మన పార్టీ నుంచి బరిలో ఉన్న నరేందర్ రెడ్డిని గెలిపించుకుందామన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ట్రాక్ రికార్డును చూసి ఓట్లు వేయాలని, 70 నుంచి 80 శాతం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలు ప్రజలకు అందాయని, స్వాతంత్రం తెచ్చిన కుటుంబం కాంగ్రెస్‌దని, ఆ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, మంద పవన్, శివ చరణ్ రెడ్డి, సైదులు, రఘువర్ధన్ రెడ్డి, ఆంక్ష రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాములకు నిలయంగా 'చీలాపూర్ పాఠశాల'

- భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థులు
- శిథిలావస్థకు చేరిన భవనం
- పాముల స్థావరాలను తొలగించాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని చీలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల పాములకు నిలయంగా మారింది. పురాతన పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి నెర్రెలుబ రాయి. పాఠశాల అవరణంలో పాములు స్థావరాలు ఏర్పాటు చేసుకుని సంచరిస్తుండడంతో ఎప్పుడూ ఏ ప్రమాదం సంభవిస్తుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. దీంతో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. బోధన సిబ్బంది విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించాలా లేకా..? నిత్యం సంచరిస్తున్న పాములను పర్యవేక్షించాల్సిన దుస్థితి నెలకొంది. పాముల సంచారంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్న దృష్ట్యా పూర్తిగా శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం, పాముల స్థావరాలను పూర్తి స్థాయిలో తొలగించేల అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని విద్యార్థులు, పలువురు గ్రామస్థులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థుల చదువులకు ఎలాంటి అటంకాలు తలెత్తకుండా సత్వర చర్యలు చేపడుతారా లేకా ప్రభుత్వ పాఠశాలనే కదంటూ అలసత్వం వహిస్తారో వేచి చూడాల్సిందే.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం









నవతెలంగాణ-దుబ్బాక

పట్టణంలోని గాయత్రి వివేకానంద విద్యాల యంలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. స్టూడెంట్లే టీచర్లుగా తోటి విద్యార్థులకు క్లాసులు చెప్తూ అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం రేపాక భాస్కర్ రెడ్డి విద్యార్థులను అభినందిం చారు. ఉపాధ్యాయులు బోడ సురేష్, గాజుల రేణుక, భాను చందర్, రవి, మహేష్, ఆంజనేయులు, పలువురు న్నారు.

ధర్మాజీపేట జెడ్పీహెచ్ఎస్ లో..తరగతి గదిలో చక్కటి విద్యను నేర్పిస్తూ విద్యార్థుల్ని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేది దేశానికి ఉత్తమ పౌరుల్ని అందించేది ఉపాధ్యాయులేనని హెచ్ఎం సాదత్ అలీ స్పష్టం చేశారు. శనివారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట జెడ్పీహెచ్ఎస్ లో స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలతో పాటు బహుమతుల్ని అందించామని హెచ్ఎం తెలిపారు. ఉపాధ్యాయ బృందం పలువురున్నారు.

నవతెలంగాణ-రాయపోల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతు.. విద్యారు ్థలు ఉపాధ్యాయు లుగా మిగతా విద్యార్థులకు పాటలు బోధించారు. ఆర్జేడి టి. జస్వంత్, డీఈవో ఎం. రామ్ చరణ్, డిప్యూటీ డీఈవో టి.శివతేజ, ఎంఈఓ ఏ.సాయి చరణ్, ఏఏపిసి చైర్ పర్సన్ లావణ్య, ప్రధానోపాధ్యాయులు ఎం. సంజయ్, మిగతా పదవ తరగతి విద్యార్థులు సబ్జెక్టుల వారీగా వారి వారి పాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మర్మముల నాగరాజు, ఉపాధ్యాయులు, సిఆర్పి లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక : కొండపాక మండలం దుద్దెడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ప్రధానోపా ధ్యాయురాలిగా తేలు రోషిని, డీఈవో గుర్రాల భార్గవి, ఉప విద్యాధికారిగా మహమ్మద్ షాకీర్ గా, ఎంఈఓ తేలు భావన, మండల నోడల్ ఆఫీసర్ టి రాజు, మిగతా 30 మంది విద్యార్థులంతా సబ్జెక్టు టీచర్స్ గా వ్యవహరించారు. బోధనా అనంతరం సమావేశంలో ఉపాధ్యాయులుగా వ్యవహరిం చిన విద్యార్థులంతా తమ అనుభవాలను వ్యక్తం చేశారు. ఆయా సబ్జెక్టులను చక్కగా బోధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జే రజిని, ఎం.కిరణ్మయి, టీ.యాదగిరి, ఎస్.తిరు మల రెడ్డి, ఎం.భారతి , ఏసుమనీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి : భూంపల్లిలో స్వయంపాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య హాజరయ్యారు. శనివారం భూంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతి నిధులుగా, వ్యవహరించడం చాలా బాగా అనిపించిం దన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా, సిరి వెన్నెల డీఈఓగా, గవ్వల రూక్విత్ ఎంఇఓగా, వెంకటేష్ పిటి గా, త్రివేను ఉపాధ్యాయులుగా నాగరాజు చందన వర్షతో పాటు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జి,రాజేందర్, భాగ్యలక్ష్మి ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో 20 వార్డుల్లో గెలుస్తాం..

-మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-గజ్వేల్

కేసీఆర్, హరీశ్ రావు నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్‌లో తాము గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ గిరిని తిరిగి కైవసం చేసుకుంటామన్నారు. ప్రతి కుటుంబానికి షాదు ముబారక్, కళ్యాణ్ లక్ష్మి, అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-నంగునూరు

గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అల్లెపు మైసవ్వ గత వారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. నంగునూరు గ్రామ తాజా, మాజీ సర్పంచ్ చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి 50 కిలోల బియ్యాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవులపల్లి కనకయ్య, అల్లెపు శ్రీనివాస్, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట మాజీ సర్పంచ్‌కు సతీ వియోగం



నవతెలంగాణ-తొగుట

మండలంలోని లింగంపేట మాజీ సర్పంచ్ గొడుగు అంజయ్య సతీమణి కనకమ్మ కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆమె పార్థీవ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అంజయ్యని పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల మాజీ పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు అభిద్ హుస్సేన్, నాయకులు మంగ నర్సింలు, తదితరులు ఉన్నారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుబ్బాక

పట్టణంలోని ది మాస్టర్ మైండ్ స్కూల్ రెండో వార్షికోత్సవ వేడుకలను శనివారం దుబ్బాక లోని సాయి బాలాజీ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల చైర్మెన్ రాజు సంఘాని, ఎంఈఓ జోగు ప్రభుదాస్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. చిన్నారులు ఆటపాటలతో అలరించారు. ప్రిన్సిపాల్ హరిబాబు, డైరెక్టర్లు వైవీ రావు, శ్రీకాంత్ దువ్వల, యాదగిరి, జబర్దస్త్ టీం సత్య శ్రీ, నూతన, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్





నవతెలంగాణ-దౌల్తాబాద్

సైబర్ నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం గువ్వలేగి గ్రామంలో సైబర్ నేరాల పట్ల అవగాహన, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి ఇతర మత్తు పదార్థాలు వాడకం, మహిళల రక్షణ, షీ టీమ్స్ పనితీరు వంటి అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. యువత చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిసకావద్దన్నారు. డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-గజ్వేల్

కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ సింగ్‌ను గెలిపించాలని గజ్వేల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. కొందరు ఎమ్మెల్సీ అభ్యర్థులు రాజకీయ ఓనమాలు నేర్చుకునే సమయంలోనే నాలుగు పార్టీల ఆఫీసుల గుమ్మం తొక్కడం కొందరు ఎమ్మెల్సీల అభ్యర్థులు మొదట కాంగ్రెస్, వారు టికెట్ నిరకరించాడంతో బీఆర్ఎస్ పార్టీ వైపు వెళ్లినట్లు చెప్పారు. ఇప్పుడు తన సొంత ఎజెండాను అమలు చేసి తన దృష్టి అంత పుస్తకాల తీయడం పైననే పెట్టి తద్వారా రూ.కోట్లు దండుకొని ఇప్పుడు వారు ఎమ్మెల్సీ ఎలక్షన్‌లోకి పోటీ చేయడాన్ని ప్రజలు అన్నీ కూడ గమనిస్తున్నారని వారు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలందరూ చాలా అప్రమత్తంగా ఉండి బీసీలలో చీలిక తెచ్చే కుట్రలు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండి ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలని బీసీ సమాజాన్ని కోరుతునాన్నారు. విలేకరుల సమావేశంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు పోన్నం అనీల్ గౌడ్, రారోజుల శివ కుమార్, నార్ల అశోక్, పరునంది సంపత్, గాజుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పలువురి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ములుగు

మండల కేంద్రమైన ములుగులో ఉప్పరి నర్సింలు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం 2:00 లకు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి శనివారం ఉదయం మృతుడు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మహాదేవుని శ్రీనివాస్ గౌడ్, ములుగు తాజా మాజీ ఎంపీటీసీ లింగ హరిబాబు, గజ్వేల్ నియోజకవర్గం ముదిరాజ్ అధ్యక్షులు నగేష్ , మరియు తాజా మాజీ వార్డు సభ్యులు తిగుళ్ల కనకయ్య తదితరులు ఉన్నారు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన పిల్లి జనార్ధన్ (35) గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లాడు. వెంటనే స్పందించి రూ.5వేలు ఆ కుటుంబానికి తక్షణ సాయం కింద అందజేయాలని తెలపడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకులతో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నరోత్తంరెడ్డి, మండలం మాజీ రైతు సమన్వయ కమిటీ సభ్యుడు సత్యనారాయణ,పలువురు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిని కలసిన పలువురు నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

బీజేపీ జిల్లా అధ్యక్షులుగా బైరి శంకర్ ముదిరాజు నియమించిన విషయం తెలిసిందే. శనివారం మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు, ముదిరాజ్ యువసేన రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు డాక్టర్ లింగ సత్యనారాయణ ముదిరాజ్, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి ముదిరాజ్‌లు శంకర్ ముదిరాజ్‌ను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు, తదితరులున్నారు.



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన బైరి శంకర్ ముదిరాజ్‌ను నంగునూరు మండల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెదురు కుమారస్వామి, ఉప్పల కృష్ణమాచారి, చిక్కుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-గజ్వేల్: బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బైరి శంకర్ ముదిరాజ్‌ను గజ్వేల్ బీజేపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా బీసీసామాజిక వర్గానికి అవకాశం కల్పించిన ందుకు రాష్ట్ర పార్టీకి పార్టీ పెద్దలు ఎంపీ రఘునందన్ రావు పార్టీ ముఖ్యులందరికీ ధన్యవాదాలు బీజేపీ నాయకులు నాగు ముదిరాజ్ అన్నారు. ఈ నిర్ణయంతో సిద్దిపేట జిల్లాలో పార్టీ బలపడుతుందని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో జిల్లాస్థాయిలో స్థానిక సంస్థలను కైవసం చేసుకుంటామని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మరకంటి ఏగొండ ముదిరాజ్ , కాశమైన నవీన్ ముదిరాజ్ తుప్పటి నరేష్ కురుమ పాల్గొన్నారు.